నిష్పక్షపాత వార్తల నిలయం

# నేటిధాత్రి

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

వరంగల్ మంగళవారం 17-08-2021 సంపుటి : 17 సంచిక : 114 పేజీలు : 08 రూ॥ 5.00


**24 గంటల్లో 405 పాజిటివ్ కేసులు**



2లో..

**గాంధీ ఆస్పత్రిలో దారుణం**




2లో..

# దళిత బంధు ఒక మహోద్యమం

## జై భీమ్‌తో మొదలెట్టి జై భీమ్‌తో ప్రసంగం పూర్తి చేసిన సీఎం

- సిద్ధిపేటలో 25 ఏళ్ళ క్రితమే దళిత చైతన్య జ్యోతి దీనికి స్ఫూర్తి
- సర్కారు చెయ్యగూసున్నంక, సిఎం ఇయ్యగూసున్నంక ఏదైనా ఆగుతదా
- ఈ ఉద్యమానికి హుజూరాబాదే పునాది రాయి
- ఇంత వరకు దేశంలో ఎవరికైనా ఈ ఆలోచన వచ్చిందా..?
- దళితులు, వారి కుటుంబాలు బాగు పడొద్దా? అని సిఎం ప్రశ్న
- వాక్‌శుద్ధి, చిత్తశుద్ధి, లక్ష్యసిద్ధి వుంటే చాలు...ఏదైనా సాధ్యమే
- రాష్ట్ర కొట్లాటకు ముందు మాట్లాడిన స్నేహితుడితో, ఇప్పుడు మాట్లాడిన
- ఆనాడు తెలంగాణ తెస్తానని చెప్పిన, ఈనాడు దళిత బంధు అమలు చేస్తానని చెప్తున్న
- దళిత బంధు దేశానికే కాదు ప్రపంచానికే మార్గదర్శకం
- దళిత ఉద్యోగుకు కూడా దళిత బందు అమలు
- దళిత వాడలు మెరిపోవాలి..దళితులు మురిసిపోవాలి

**కట్టా రాఘవేంద్రరావు**




**హుజూరాబాద్,నేటిధాత్రి:** రాష్ట్రంలో దళితుల సంక్షేమ, సాధికారిత కోసం ప్రభుత్వం తెచ్చిన కొత్త పథకం దళిత బంధు ఒక మహా ఉద్యమమని ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. భవిష్యత్తులో దేశంలో జరిగే దళిత బంధు ఉద్యమానికి హుజూరాబాదే పునాది రాయి అని ఆయన పేర్కొన్నారు. దళిత బంధు పథకం అమలులో భాగంగా హుజూరాబాద్‌లో పైలెట్ ప్రాజెక్టు అమలు కోసం ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. జై భీమ్‌తో మొదలు పెట్టి జై భీమ్, జై తెలంగాణలో ముగించారు. దళిత బంధు అమలు తీరుపై సుధీర్ఘ వివరణిచ్చారు. దళిత వాడలు దళిత బంధుతో మురిసిపోవాలి. మెరిసిపోవాలన్నారు. ఈ దేశంలో గతంలో ఏ ప్రధాని అయినా, ఏ ముఖ్యమంత్రి అయినా దళిత కుటుంబాలకు రూ. పది లక్షలు ఇవ్వాలని ఎవరైనా మాట్లాడారా? అని కేసిఆర్ ప్రశ్నించారు. కనీసం వారి మైండ్‌కన్నా ఆలోచన వచ్చిందా? ఆ దిశగా ఆలోచన వచ్చిందా? ఒకటీ ఒకటీ అన్నా లెక్కపెట్టుకున్నట్లు ఇల్లు సరిదిద్దుకున్నట్లు ఒక్కొక్కటి చేసుకుంటూ వస్తున్నానన్నారు.తెలంగాణ ఉద్యమాన్ని సుదీర్ఘ కాలం పాటు సాగించి, తెలంగాణ సాధించి, అద్భుతమైన ప్రగతిని కళ్లనిండా చూస్తున్నామని ఆయన అన్నారు. ఇవన్నీ ఎక్కడో కాదు, ప్రతి నిత్యం మీ ముందు అమలు జరుగుతున్నా యన్నారు. దళిత బంధు పదిహేను రోజుల నాడు తెలంగాణ ఉద్యమానికి వెళ్లిన నాడు మాట్లాడిన మిత్రుడితో మాట్లాడాను. నీకిద్దరు పిల్లలు అమెరికాలో సెటిల్ అయ్యారు. ఇప్పుడు ఈ వయసులో ప్రశాంతగా వుండాల్సిన తరుణంలో అనవసరంగా తెలంగాణ కొట్లాట అని అగ్గిరాజేసుకుంటున్నామని ఆ స్నేహితుడు హెచ్చరించాడు. అప్పుడు తెలంగాణ వస్తే ఎట్లా వుంటదని ఒక్కటే మాట అడిగిన, బ్రహ్మాండంగా వుంటుందని చెప్పిన ఆ స్నేహితుడితో ఇక ఇంకేం మాట్లాడకు. ఇక చూస్తుండని చెప్పిన. ఇప్పుడు అదే మిత్రుడు. ఇటీవల దళిత బంధువు అమలు కోసం ఏర్పాటు చేసిన వర్క్ షాప్‌ను చూసిన స్నేహితుడు మళ్లీ ఉన్నతకాడ వుండవా? మళ్లో దుకాణం మొదలు పెట్టావా? అన్నాడు. అప్పుడు మొట్టమొదట పెట్టిన దుకాణం బాగుందా? అంటే బాగుందన్నాడు. ఈ దుకాణం అంతకన్నా ఎంతో బాగుంటది. ఒక నాలుగేండ్లలో దేశానికే కాదు, ప్రపంచానికే మార్గంచూపిస్తుందని చెప్పడం జరిగిందని కేసిఆర్ అన్నారు. నాలుగేళ్లు నేను బతకాలని మొక్కు, నవ్వు బతికుండని ఆ స్నేహితుడితో అన్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. చాలా సంతోషం అన్నాడు ఆ స్నేహితుడు. ఇదే వేదిక నుంచి గతంలో రైతు బం ధు అమలు చేయడం జరిగింది. అది అద్భుతమైన ఫలితాలు సాధిస్తోంది. రైతాంగంలో



ధీమా పెరిగింది. కరీంనగర్ పట్టణంలో జరిగిన సభలో రైతు భీమా ప్రకటించాను. తెలంగాణ ఉద్యమం తర్వాత కాలంలో చరిత్రలో నిలిచిపోయేటువంటి, తరతరాల దోపడి నుంచి, సామాజిక వివక్షనుంచి దళిత సమాజం శాశ్వతంగా విముక్తి పొందే మహా యజ్ఞానికి శ్రీకారం చుడుతున్నాం. సెంటిమెంటుగా కరీంనగర్ జిల్లాను ఆదినుంచి ఒక తెలంగాణ సింహగర్జన నుంచి అన్ని కార్యక్రమాలు ఇక్కడినుంచే మొదలు పెట్టుకోవడం ఆనవాయితీ మారిందిఅని ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. విజయం చేకూర్చే జిల్లాగా మారింది కరీం నగర్ జిల్లా అని సిఎం అన్నారు. అందుకే ఈ జిల్లానుంచే ఈ ఉద్యమాన్ని ప్రారంభించాలని, మిమ్మల్ని కలుసుకునే అదృష్టాన్ని కల్గించుకొని ఇక్కడే శ్రీకారం చుట్టుకుంటున్నామన్నారు. మహనీయుడు డాక్టర్. బాబా సాహెబ్ అంబెద్కర్, బాబూ జగ్జీవన్ రామ్‌లను గుర్తు చేసుకొని ప్రారంభిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తుందంటే ఎవరూ నమ్మలేదు. కాని వచ్చింది. ఇరవై నాలుగు గంటల కరంటు సాధ్యం కాదన్నారు. చేసి చూపించాను. ఒకనాడు ప్రతిపక్షనేత జానారెడ్డి అసెంబ్లీలో రెండేళ్లలో ఇరవై నాలుగు గంటల కరంటు ఇస్తే, నేను గులాబీ కండువా కప్పుకుంటానన్నారు అని సిఎం గుర్తు చేశారు. అసెంబ్లీ రికార్డుల్లో వున్నాయి. మిషన్ భగీరథ పథకం ప్రారంభం చేసిన నాడు కేసిఆర్ గుట్టకు ఎంటిక కడుతున్నారని అన్నారు. దేశమంతా మన రాష్ట్రం వైపు చూస్తున్నారు. కాళేశ్వరం కట్టుటు మొదలు పెట్టిననాడు, అయితా, పోతదా అన్నరు. కాకతీయ కాలువ ఏడెనమిది నెలలు పారుతుందా? లేదా? అని ఆయన ప్రజలను ప్రశ్నించారు. అదే విధంగా ఏ పథకం పెట్టినా, చెప్పిన ప్రతిపథకంలోనూ అపోహలు ఎన్ని పెట్టినా వాటిని పూర్తి చేసి చూపిస్తున్నామన్నారు.

అందుకే ఏ నాయకుడికైనా వాక్‌శుద్ధి, చిత్తశుద్ధి, లక్ష్యసిద్ధి వుండాలి. సాధించే గమ్యం మీద పట్టుదల వుండాలి. అవగాహన వుండాలి. ఆలోచనవుండాలి. దళిత బంధు మహోద్యమానికి హుజూరాబాదే పునాది రాయి అని ఆయన అన్నారు. ఏడాది క్రితం ఈ పథకం అమలు కావాలి. కాని కరోనా వల్ల ఇంత కాలం ఆగింది. ఇక నేను ఈ పథకం గురించి అన్ననో లేదో కిరికిరిగాల్లు, కొండిగాట్లు, ఒకడు కీ, అంటే ఒకడు కా..అంటే...ఒకడు ఇంతియ్యాలంటే...ఒకడు అంతియ్యాలంటే...ఏకాన ఆలోచన చేయనోడు, దళితులకు ఐదు రూపాయలు ఇయ్యాలన్న సోయి రానోడు, అందరూ మొదలు పెట్టిండ్రు. ఆగమాగమౌతుండ్రు. ఏ దళితులు బాగు పడొద్దా? దళితుల బతుకులు బాగుపడొద్దా? అని సిఎం ప్రశ్నించారు. ఇచ్చెటోడు ఇస్తడు. తీసుకొనెటోడు తీసుకుంటడు. నడిమిట్ల ఈళ్లకేంది ఉబ్బస అని కేసిఆర్ ప్రశ్నించారు. దీని ఎనుకున్నమతలబు ఏందన్నారు. హుజూరాబాద్ వేదికనుంచి దళిత మేధావులకు, ఉద్యోగుల, అందరికీ మనవి చేస్తున్నా...ఈ పథకాన్ని అమలు చేసే దాకా దాన్ని మోయాల్సిన బాధ్యత మీ అందిరి మీద వుందన్నారు. ఈ పథకం గురించి పునాదులు పడింది ఈ రోజు కాదని, తాను సిద్దిపేట ఎమ్మెల్యే అయిన తొలినాళ్లలో అక్కడ అమలుచేసిన దళిత చైతన్య జ్యోతి కార్యక్రమానికి స్ఫూర్తి ఇదన్నారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత సిద్దిపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌ను దళితుడైన నా స్నేహితుడు దానయ్యను చేశానన్నారు. ఇది ఇయ్యాల నా మదిలో పుట్టిన ఆలోచన కాదని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 160 జాతులు అణచివేతకు గురౌతున్నారని సిఎం అన్నారు. బాబా సాహెబ్ అంబెద్కర్ చేసిన పోరాటం మూలంగా అనేక అవకాశాలు వచ్చాయని సిఎం గుర్తు చేశారు. దేశంలో ఈ కార్యక్రమం తొలినాళ్లనుంచే మొదలు పెడితే ఇప్పుడు దళితుల జీవితాల్లో వెలుగులు నిండేవి కాదా? అన్నారు. హుజూరాబాద్ ఈ పథకానికి ఒక ప్రయోగశాల. అని సిఎం అన్నారు. ఇది తెలంగాణ మొత్తం అమలౌతుంది. దాని బాధ్యత నాదే..అన్నారు. రాష్ట్రం మొత్తం 17లక్షల దళిత కుటుంబాలున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులకు కూడా దళిత బంధు వర్తిస్తుంది. ఉద్యోగులు, రిటైర్డు ఉద్యోగులు చివరి వరసలో తీసుకోవాలి అని అన్నారు. రాష్ట్రంలో 75లక్షల మంది దళితులున్నారు. వారందరికీ అందుతుందన్నారు.

### హుజూరాబాద్ గురించి మాట్లాడుకుందాం:

**సర్కారు చేయ్య కూసున్నంక, సిఎం ఇయ్య కూసున్నంక ఏదైనా ఆగుదతా? అని ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. ప్రభుత్వం గతంలో జరిపిన కుటుంబ సర్వేలో హుజూరాబాద్ నియోజకవర్గంలో 21వేల కుటుంబాలు వున్నట్లు లెక్క తేలింది. మరో వెయ్యి కుటుంబాలు పెరగొచ్చు. ప్రభుత్వం ఇవ్వదల్చుకున్నతర్వాత ఈ పథకం వెనకుడు పడుతుందా? అన్నారు. పంచుతున్నవి పైసలు కాదు. హుజూరాబాద్ నియోజకవర్గంలో నెల రోజుల్లో అందరికీ దళిత బంధు అమలు జరుగుతుంది. రాష్ట్రం మొత్తం మీద అమలు జరుగుతుందన్నారు.**

## ఎన్నికల కోసమే దళిత బందు

- ఇప్పటి వరకు ఇచ్చిన హామీలు ఎమైనయి
- ఎడేళ్ల నుండి గుర్తురాని దళితులు ఇప్పుడు గుర్తొచ్చారా..?
- పీసీసీ చీఫ్ , ఎంపీ రెవంత్‌రెడ్డి



2లో..

**హైదరాబాద్,నేటిధాత్రి:** ఎన్నికల కోసమే సీఎం కేసీఆర్ దళిత బంధు తీసుకొస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు, మల్కాజిగిరి ఎంపీ రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దళితు

## ఆఫ్ఘాన్ తాలీబాన్ల హస్తగతం

- దేశాన్ని విడిచి వెళ్లేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు
- విమానంలో స్థలం లేకపోవడంతో టైర్ల దగ్గరుండి ప్రయాణం
- ప్రయాణంలోనే గాల్లో కలిసిన ముగ్గురి ప్రాణాలు
- విమానాశ్రయంలో అంతకంతకు పెరుగుతున్న రద్దీ



నేటిధాత్రి డెస్క్: అఫ్ఘానిస్థాన్‌లో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. అఫ్ఘాన్ తాలిబన్ల వశమవడంతో అక్కడి ప్రజలు దేశాన్ని వీడి వెళ్లేందుకు కాబూల్ విమానాశ్రయానికి పోటెత్తారు. విమానాల్లో కిక్కిరిసి ఇతర దేశాలకు తరలిపోతున్నారు. ఎలాగైనా దేశం దాటి తమ ప్రాణాలు కాపాడుకోవాలని సాహసం చేసిన ముగ్గురు అఫ్ఘాన్ల ప్రాణాలు గాల్లోనే కలిసిపోయాయి. విమానంలో చోటు లేకపోవడంతో దాని టైర్ల దగ్గర నిల్చోని ప్రయాణించేందుకు సిద్ధపడ్డారు. అయితే విమానం గాల్లోకి ఎగిరిన కొద్దిసేపటికే వారు కిందపడి

2లో..

## బూతులు,రాసలీలలు'కామ'నేనా?

- ప్రత్యర్థులు చేబితే తప్ప నేతలు రాతలు ఎరుగని ప్రజలు
- రాజకీయాల్లో తిట్టుకోవడం అలవాటు చేసుకుంటున్నారా?
- బూతులు లేని మాటలు మాట్లాడలేకపోతున్న నేతలు
- బూతులు , రాసలీలలులేని నాయకుడు కానరాడా..!
- ఏ ఇద్దరి నేతలు విమర్శించుకున్నా..ఇంతేనా..?



**హైదరాబాద్,నేటిధాత్రి:** దిగజారుతున్నారా? ఇప్పటికే దిగజారిపోయారా? ప్రజా సేవ అంటే ప్రజాక్షేత్రంలోకి వచ్చి, ఆదర్శంగా నిలవాల్సిన నాయకులు మాట్లాడుకునే మాటలేమిటి? ఇదివరకు ఎవరు ఎలాంటివారో మీడియాలో వచ్చే వార్తలు చూసి హవ్వ...అని జనం ముక్కున వేలేసుకునేవారు. సాటి నేతలు గుసగుసలాడుకునేవారు.. .కాలం మారింది. పూర్తిగా మారిపోయింది...నువ్వెంత దోచుకున్నావు నుంచి మొదలు నువ్వెక్కడెక్క ఆస్తులు కూడబెట్టావన్నది, నీ చిలక్కొట్టుడు సంగతి అంటూ, బూతులు, ఆపై రాసలీలలు తప్ప నాయకులకు చెప్పుకోవడానికి ఏమీ లేకుండాపోతున్నాయా? ఇలా మాట్లాడితే జనం నమ్ముతారని అనుకుంటున్నారా? ఇలా మాట్లాడకపోతే మేం వెనుకబడిపోతామని అనుకుంటున్నారు. ఎందుకు ఈ విపరీతం పెరిగిపోతోంది. హద్దులు దాటి మాట్లాడుకుంటున్నారు. పరిధులు దాటి తిట్టుకుంటున్నారు. లోగుట్టు పేరుతో లేని అనుమానాలను మీకు మీరుగానే సంసారాలలో చిచ్చు రేపుకుంటున్నారు. గతంలో లేవా అంటే వున్నాయి? కాని అది నాడు జనం దాకా వెళ్లేవి కాదు. వెళ్లినా వాటిని జనం కూడ పెద్దగా పట్టించుకునేవారు కాదు. ఎందుకంటే అప్పుడు అన్నీ వినే సంగతులే...కాని నేడు అన్నీ చూస్తున్న సంగతులే. దొరికిపోతున్న నేతలే...తమకు తామే బహిరంగంగానే బట్టలు విప్పుకున్నంత పనిచేస్తుంటే జనం ఛీకొట్టకుండా ఊరుకుంటారా? అయినా మారుతారన్న నమ్మకం లేకుండా పోతోంది...

### బండి సంజయ్ వర్సెస్ మైనంపల్లి హనుమంతరావు...?

స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఈ గలాటా ఏమిటి? ఈ గలీజు మాటలేమిటి? ఒకరికొకరు ఆ సవాళ్లేమిటి? రాజకీయాలంటే గెట్టుకాడి పంచాయితీలా? లేక భూముల తగాదాలా? నా ఇలాకాలోకి వస్తావా? రా ?? చూసుకుందాం...! ఇవేం సవాళ్లు. నేను నీ సెంటర్‌కొస్తా...అక్కడే తేలుస్తా...అంతే

2లో..

# బూతులు,రాసలీలలు 'కామ'నేనా?

మొదటిపేజి తరువాయి

కాదు పత్రికల్లో రాయలేని భాషను ఉపయోగిస్తూ ఇలా బూతులు తిట్టుకుంటూ పోతే, జనానికి సేవ ఏం చేస్తారు? జనాన్నేమిద్దరిస్తారు? మీరు తిట్టుకోవడానికి, కొట్టుకోవడానికి, రాసలీలలు ఆడడానికి, కబ్జాలు చేసి ఆస్థులు పెంచుకోవడానికేనా మీకు జనం ఓట్లేసి గెలిపించింది. ఓట్లనాడు వంగి వంగి దండాలు పెట్టి, అమ్మా, అయ్యా! అని కాళ్లు గడ్డాలు పట్టుకొని, మీకు సేవ చేస్తా, మీ కళ్ల ముందే వుంటా...ఏ అర్ధరాత్రి తలుపు కొట్టినా పలుకుతా? మీకు అండగా వుంటా అంటూ చెప్పి, చెప్పి నమ్మించి, గెలిచింది ఎందుకు? కుర్చీల్లో కూర్చొని తిట్టుకునేందుకా? ఎవరిని మోసం చేయాలని చూస్తున్నారు? నిజంగానే ఇద్దరు ఎదురపడి మాట్లాడుకునే దమ్ముందా? ఇద్దరూ ఒకే వేదిక మీద తిట్టుకునే శక్తి వుందా? వుండదు. కాని జనం బావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయం చేసుకోవాలి. ఇదేనా మీరు నేర్చుకొని, పాటిస్తున్న ఆదర్శం. నాయకులు జనం ముందుకొచ్చినా, మీడియా ముందుకొచ్చినా పార్టీపరమైన విషయాలు ఏవైనా చెప్పడమో, తన నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చించడమే జరిగేది. కాని ఇప్పుడు నాయకులు మీడియా సమావేశం అంటేనే ముందే ఊహించొచ్చు. ఎవరు ఎవరిని ఎలా కొత్తగా తిట్టుకుంటారో అన్నది చెప్పేయొచ్చు. ఒకదాని వెనక ఒకటి మాటల దాష్టికాలు మరింత పెరిగితే, నిన్న జిహెచ్ఎంసి ముందు జరిగిన సంఘటనలే సర్వత్రా జరిగే ప్రమాదముంది. అయినా తప్పుఎవరిదన్నది ఎన్నటికైనా తేలుతుంది. కాని ఓ కార్పోరేటర్‌ను అలా కొట్టడమేమిటి? అయినా ఎవరు కొట్టలేదని మాటలు మార్చుకోవడమేమిటి? ఇలా అయితే రేపటి రోజు ఏ నాయకుడు ఎక్కడా స్వేచ్ఛగా తిరగలేడు. ఇది ప్రజాసామ్యానికి ఏ మాత్రం మంచిది కాదు.

## కామాతురానాం న భయం..న లజ్జ

ఈ మాట పెద్దలు ఊరికే అనలేదని బండిసంజయ్, మైనంపల్లి హనుమంతరావుల సంవాదంతో తేలిపోయింది. ఎక్కడ ఏం మాట్లాడాలో కూడా తెలియని వాళ్లు కాదు. అయినా మాట్లాడుతున్నారంటే ఇక మాకు ఎదురేముంది? మేం చెప్పే మాటలకు బెదురేముంది? అన్నట్లేనా? ఒక నాయకుడి రాసలీలలు మరో నాయకుడు భహిరంగంగానే చెప్పే రోజులు వచ్చాక, ఇక ఇక భయమేంది? ఇక ఇజ్జతేముంది? మంచి నాయకులను కూడా అనుమానించాల్సిన వస్తోంది. ఎవరు ఎలాంటివారో చెప్పడం కష్టమయ్యే పరిస్ధితి వస్తుంది. గతంలోనూ ఇలాంటివి విన్న అనుభవాలు జానానికి అనేకం వుండేవి. కాని అప్పటి నేతలు వ్యక్తిగత రహస్యాలు, దూషణలు చేసేవారు కాదు. రాజకీయంగానే ఎదుర్కొనేవారు. రాజకీయాలే మాట్లాడేవారు. అభివృద్ధి విషయంలోనే వివాదాలు చేసేవారు. ఆహ్లాదరకమైన వాతావారణంలోనే కలిసి సాగేవారు? ఇలా ఎప్పుడూ వ్యవహరించేవారు కాదు. ఒకరిమీద ఒకరు సెటైర్లు వేసుకున్నా, ఇరు పక్షాలు నవ్వుకునేలా వుండేది. కాని కాని పగలు ప్రతీకారాలు అన్నంతగా కనిపించేవి కాదు. అయినా ఇలా మాట్లాకునే నాయకులు బాగానే వుంటారు. పొద్దున తిట్టుకుంటారు. రాత్రిళ్లు కలిసి ఏం చేయాలో అది చేస్తుంటారు. మధ్యలో నష్టపోయేది కార్యకర్తలు. ద్వితీయ శ్రేణి నాయకులు. వారు ఒకరినొకరు మాట్లాడుకోకుండా, కనీసం కన్నెత్తి చూసుకోకుండా, ఎప్పుడు తగాదా వస్తుందా? అని ఎదురుచూసేలా తయారు చేస్తున్నారు. ఇది ఎంత మాత్రం ఆహ్వానించదగ్గ పరిణామం కాదు.

## అమ్మా...అని సంబోధించినా తప్పుగా భావించిన రోజులవి?

ఇప్పుడు నిర్లజ్జగా నీ..అని కూడా అనుకుంటున్నారు. ఇది ఎలా సమర్ధించుకుంటారో తెలియదు గాని,తర్వాత వారి రాజకీయ భవిష్యత్తును సమాధి చేస్తారన్నది కూడా నూరు పైసల నిజం. గత ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి అసెంబ్లీలో నాటి విజయవాడ ఎమ్మెల్యే బొండాఉమ, నేటి మంత్రి గుడివాడ ఎమ్మెల్యే నానిని...ఎలా తిట్టారో అన్నది ప్రపంచమంతా చూసింది. ఛీ అన్నది. తర్వాత ఏం జరిగింది. ఆ దారిలో నడవడం సరైంది కాదని ఇప్పటికీ ఎవరూ నేర్చుకోలేకపోతున్నారు. అసలు నిజానికి ఇంత కాలం పాటు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వున్న అతిబాష తెలంగాణలో లేదు. ఈ మధ్యే మొదలైంది. అక్కడ తిట్టుకుంటే రంజుగా వుంది. ఇక్కడ కూడా తిట్టుకుంటే బాగుంటుందనుకుంటున్నారో ఏమో? అందుకే ఇలా దిగజారుతున్నారేమో? గతంలో 2001లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాటి ప్రతిపక్ష నేత వైఎస్ రాజశేఖరరెడ్డి , స్పీకర్ ప్రతిభారతికి ఏదో రిక్వెస్టు చేసే సందర్భంలో అమ్మా..! అని సంబోధించారు. అంతే నాడు అసెంబ్లీ అట్టుడికిపోయింది. అదేదో సినిమాలో పిలిచినట్లు వుందని వైఎస్ సంబోధన అని ఆయన క్షమాపణ చేప్పేదాకా వదిలిపెట్టలేదు. తాను అమ్మా...అని ఎంత గౌవరంగా పిలిచాను అని ఆయన ఎంత మొత్తుకున్నా...నాడు అధికారంలో వున్న తెలుగుదేశం వినలేదు. మరి అలాంటి కాలం నుంచి ఎక్కడిదాకా వెళ్తున్నాము? తిట్టిన తిట్టు తిట్టుకోకుండా, తిట్టుకుంటే గాని తమను జనం పట్టించుకోరనుకునే దౌర్భాగ్యపు రాజకీయాలు దాపురించాయి. అయినా జనం వినాల్సిందే...వారి ఆటలు చూస్తూ వుండాల్సిందే...ఇది ప్రజాస్వామ్యం. ఎన్నుకునేప్పుడు ఒక్క క్షణం ఆలోచించలేనప్పుడు, ఇప్పుడు ఆలోచించినా, మరు క్షణం వరకు మర్చిపోవడం తప్ప మనమేం చేస్తాం...కాసేపు నవ్వుకుంటాం! అంతే!! మళ్లీ మళ్లీ వింటూనే వుంటాం...! ఈ కథ కంచికి ఎప్పుడూ చేరదు. నాయకులు నోట బూతు రాకుండా వుండదు. అడ్జెస్టు కావడమే!!!

# ఆఫ్ఘాన్ తాలీబాన్ల హస్తగతం

మొదటిపేజి తరువాయి

మృతిచెందారు. ఇందుకు సంబంధించిన ఓ వీడియోను తెహ్రాన్ టైమ్స్ అనే మీడియా సంస్థ ట్విటర్ వేదికగా పంచుకొంది.మరో వీడియోలో.. కాబుల్ విమానాశ్రయం రన్‌వేపై నుంచి బయలుదేరుతున్న విమానం వద్ద గుంపులుగుంపులుగా ఉన్న జనం ఆ విమానాన్ని ఎక్కేందుకు పరుగులు తీస్తున్నారు. విమానం టైర్లు, హ్యాండిళ్లు ఇలా ఏది దొరికితే దాన్ని పట్టుకొని దేశాన్ని వీడి వెళ్లేందుకు విమానం వెంట పరుగులు తీశారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ వీడియో అక్కడి ప్రజల దయనీయ పరిస్థితికి అద్దం పడుతోంది.అఫ్గానిస్థాన్‌ను తాలిబన్ల స్వాధీనం చేసుకోవడంతో అఫ్గాన్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. దీంతో వేలాది మంది పౌరులు తమ దేశాన్ని వీడి వెళ్లేందుకు కాబుల్ విమానాశ్రయానికి పోటెత్తారు. దీంతో అక్కడ విపరీతమైన రద్దీ ఏర్పడింది. పరిస్థితి చేయిదాటిపోతుండటంతో రద్దీని అదుపుచేసేందుకు భద్రతాబలగాలు కాల్పులు జరిపాయి. ఈ ఘటనలో ఐదుగురు



పౌరులు మృతిచెందారు. ప్రస్తుతం అక్కడ భీతావహ వాతావరణం నెలకొంది.

# బాల సదనంలోని పిల్లలకు దుస్తులను పంపిణీ



**సుబేదారి (వరంగల్ అర్బన్) నేటిధాత్రి:** హనుమకొండ బాలసదనం లోని పిల్లలకు దుస్తులను డి డబ్ల్యూ ఓ సబిత పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ మధుమిత, సూపర్వైజర్ రాజ్యలక్ష్మి , డి డబ్ల్యూ ఓ సీనియర్ అసిస్టెంట్ వెంకట్రామ్, సఖి కౌన్సిలర్ పావని ,బాల సదన్ సూపర్డెంట్ వేరోనికా , ఐ సి పి ఎస్ సోషల్ వర్కర్ శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు. అనంతరం డీ డబ్ల్యు ఓ సబిత అక్షయపాత్ర కిచన్ మరియు స్టోర్ సందర్శించి తగు సూచనలు ఇచ్చారు.

# సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల సమావేశం



**కొడకండ్ల:(జనగామ),నేటిధాత్రి:** మండల కేంద్రంలో సోమవారం సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎలుమకంటి శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరములుగా సివిల్ సప్లయ్ కార్పొరేషన్ లో కొడకండ్ల హమాలీలు చాలి చాలని జీతాలతో పనిచేస్తున్నారని,ఇదివరకు ఉన్న షాపులను ప్రభుత్వం తీసివేసి ప్రస్తుతం కేవలము 19 షాపుల తోనే నడిపిస్తున్నదని,ఈ 19 షాప్ లతో వచ్చే జీతం హమాలీల కుటుంబాలకు చాలక వారి పరిస్థితి దుర్భరంగా గడుస్తున్నదని వాటిని 50 షాపులకు పెంచాలని, కరోన కష్టకాలములో కరోనాకు ఎదురు నిలబడి డీలర్ షాపులకు బియ్యం ఎగుమతి,దిగుమతులు చేసిన చరిత్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ హమాలీలదని,అదేవిధంగా భవన కార్మికులకు,మార్కెట్లో చేసే కార్మికులకు ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ఏవిధంగా అమలులో వుందో సివిల్ సప్లయ్ హమాలీలకు కూడా వర్తింపజేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి గోదాములు బందు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ అధ్యక్షుడు ఎల్లముల వెంకన్న,యూనియన్ సభ్యులు రాపోలువెంకన్న,కొమురయ్య, లక్ష్మయ్య,వెంకన్న,సమ్మయ్య, ప్రతాప్,రవి,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో 405 పాజిటివ్ కేసులు

మొదటిపేజి తరువాయి

**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణలో కరోనా వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో 80,262 నమూనాలను పరీక్షించగా.. 405 మందికి పాజిటివ్‌గా తేలింది. దీంతో ఇప్పటివరకు నమోదైన మొత్తం కేసుల సంఖ్య 6,52,785కి చేరింది. తాజాగా కరోనా మహమ్మారికి ముగ్గురు బలయ్యారు. దీంతో మృతుల సంఖ్య 3,845కి పెరిగింది. రాష్ట్రంలో ప్రస్తుతం 7,093 యాక్టివ్ కేసులు ఉన్నట్లు వైద్యారోగ్యశాఖ బులిటెన్ విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా రికవరీ రేటు 98.32 శాతం కాగా.. మరణాల రేటు 0.58 శాతంగా ఉన్నట్లు పేర్కొంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 67 కేసులు నమోదైనట్లు తెలిపింది.

# ఎన్నికల కోసమే దళిత బంధు

మొదటిపేజి తరువాయి

డికి సీఎం పదవి ఏమైంది? అని కేసీఆర్‌ని ప్రశ్నించారు. కేసీఆర్ కొంగ జపం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. దళితులకి మూడు ఎకరాల భూమి ఏమైందని నిలదీశారు.హుజురాబాద్ ఎన్నికల కోసమే కేసీఆర్ దళిత బంధు తీసుకొచ్చారన్నారు. ఏడేళ్లుగా లేనిది ఇప్పుడే దళితులు గుర్తొచ్చారా..? అని ప్రశ్నించారు. రైతులకు బేడీలు వేసిన చరిత్ర మరిచిపోయారా..? అని ప్రశ్నించారు. మరియమ్మను పోలీస్ కస్టడీలోనే చంపేశారని టీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.దళితజాతికి సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.హుజురాబాద్ దళిత బంధు సభలో కేసీఆర్ ఒక్క నిజం చెప్పలేదన్నారు. చెప్పిన అబద్ధం చెప్పకుండా కేసీఆర్ మళ్లీ అబద్ధాలే చెప్పారన్నారు. బీటలు వారిన కోటను కాపాడుకునేందుకు కేసీఆర్ ఆత్రం, ఆవేదన పడుతున్నారని చెప్పారు. కాసుల కోసం, కమీషన్లు కొల్లగొట్టేందుకు 3 ప్రాజెక్టులు తీసుకొచ్చారని మండిపడ్డారు. మిషన్ భగీరథ పేరుతో 50వేల కోట్ల అప్పు ప్రజల మీద రుద్దారన్నారు. కాళేశ్వరం రీ డిజైన్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ అందులో భాగమేనని చెప్పారు. దళితులకి 3 ఎకరాలు భూమి ఇస్తే కేసీఆర్‌కి చిల్లిగవ్వ కమీషన్ రాదని రేవంత్‌రెడ్డి అన్నారు.

# గాంధీ ఆస్పత్రిలో దారుణం

మొదటిపేజి తరువాయి



**సికింద్రాబాద్,నేటిధాత్రి:** గాంధీ ఆస్పత్రిలో దారుణం జరిగింది.బావ చికిత్స కోసం వచ్చిన అక్కాచెల్లెల్లపై సిబ్బంది అత్యాచారానికి పాల్పడ్డారు. గదిలో బంధించి మత్తు మందు ఇచ్చి నాలుగు రోజులుగా ఘాతుకానికి ఒడిగట్టారు. గది నుంచి చెల్లి తప్పించుకోగా అక్క ఆచూకీ లేదు. దీంతో చిలకలగూడ పీఎస్‌లో బాధితురాలు ఫిర్యాదు చేశారు. ల్యాబ్ టెక్నీషియన్ ఉమామహేశ్వర్ అత్యాచారం చేసినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణను వేగవంతం చేశారు. ఉమ మహేశ్వర్‌తో మరో ఇద్దరు గార్డులు అత్యాచారం చేసినట్లు అనుమానిస్తున్నారు. ల్యాబ్ టెక్నీషియన్ ఉమమహేశ్వర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు నిందితుల కోసం గాలిస్తున్నారు.

# మైనంపెల్లి హన్మంతరావు దిష్టి బొమ్మ దగ్ధం



**వరంగల్ ,నేటిధాత్రి:** ఓబీసీ మోర్చ ఆధ్వర్యంలో మైనంపెల్లి హన్మంతరావు దిష్టి బొమ్మ వరంగల్ వరంగల్ చౌరస్తా లో దగ్ధంబీసీ ముద్దుబిడ్డ బండి సంజయ్ కుమార్ ని కరీంనగర్ ఎంపీ బిజెపి రాష్ట్ర అధ్యక్షులను అవమాన పూరితంగా తెరాస మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నిన్న దూషించడం జరిగినది.ఇది టీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ ల పైన ఉన్న చిన్న చూపు వైఖరిని వెల్లడిస్తుందని , ఒక సామాన్య కార్యకర్త నుండి నేడు ఎంపీ మరియు రాష్ట్ర అధ్యక్షుడిగా ముందుండి నడిపిస్తూ, సంజయన్నకి పెరుగుతున్న ఆదరణను మరియు భారతీయ జనతా పార్టీకి రాష్ట్రములో పెరుగుతున్న ఆదరణను తట్టుకోలేకనే ఒక బీసీ నాయకుడైన బండి సంజయ్ పై అనుతుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటు అని , హన్మంతరావు వెంటనే క్షమాపణ చెప్పాలని ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు కూచన క్రాంతి కుమార్ అన్నారు 36 గంటల్లో మూడు పార్టీలు మారిన మైనంపెల్లి హన్మంతరావుకి మా రాష్ట్ర అధ్యక్షులని దూషించే స్థాయి లేదని, ఈ దొరలపాలన ఇంకా ఎంతో కాలం సాగదని రానున్న రోజుల్లో బీసీ ల సత్తా ఏమిటో కేసీఆర్ కి చూపిస్తామని కూచన క్రాంతి కుమార్ అన్నారు కబ్జా కోరు టిఆర్యస్ నాయకులు మీ గుండాగిరి , మరియు మీ అధికార అహంకారం ప్రజలు గమనిస్తు న్నారని తగిన రీతిలో ప్రజలే గుణపాఠం నేర్పుతారని వరంగల్ తూర్పు ఇంచార్జ్ కుసుమ సతీష్ అన్నారు.ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తూ మొత్తం బీసీ సమాజం ఏకకంఠంతో దీన్ని ఖండించాలి అని అన్నారులిఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా నాయకులు సముద్రాల పరమేశ్వర్, సుమన్ ఖత్రి, మార్టిన్ లూథర్,అపురూప సాయిరాం మోహన్ రెడ్డి, వెంకటేష్, ఆనంద్ , అమ్రిష్ ,చింతం రాజు, రఘు,రాకేష్,గోపి,సతీశ్,రామారావు,ఓబీసీ నాయకులు శివప్రసాద్ షా, బండి సదానందం, కోటేశ్వర్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దండోరా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**వర్ధన్నపేట,నేటిధాత్రి:** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు – ఎద్దు సత్యనారాయణ ఈనెల 18న రావిర్యాల లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించే దళిత గిరిజన ఆత్మగౌరవ దండోర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్రంలో ఏడు సంవత్సరాలుగా దళిత గిరిజనులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదు అని అన్నారు పోడు భూముల సమస్య ఇప్పటివరకు పట్టాలు ఇవ్వకుండా గిరిజనుల పై దాడి చేసిన ప్రభుత్వం కె సి ఆర్ ప్రభుత్వమని దళిత ముఖ్యమంత్రి అని చెప్పి దళిత ద్రోహి గా మిగిలిపోయిన కెసిఆర్ నేడు దళిత బంధువు అని చెప్పడం ఎంతవరకు సమంజసం ప్రజలు గమనించాలని అన్నారు.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వర్ధన్నపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ సబ్ ప్లాన్ నిధులు ఎక్కడ వినియోగించారు శ్వేత పత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఏడు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్ హుజురాబాద్ లో దళిత బంధు పేరిట దళిత డ్రామా ఆడుతున్నారని , తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 119 నియోజకవర్గంలో ఉన్న దళితులకు దళిత బంధు ప్రకటించినట్లయితే కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమ జ్వాల నిర్వహిస్తామని హుజురాబాద్ నియోజకవర్గం లో ఎన్నికల కోడ్ వస్తుందని దళితులను మభ్యపెట్టేందుకు దళిత బంధు స్కీం ప్రకటించి ఎన్నికల డ్రామా ఆడుతున్నారని అన్నారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో దళితులకు ఇస్తామన్న 3 ఎకరాల భూమి ఇవ్వకుండా నిప్పు మీద నీళ్లు పోసే విధంగా దళిత బంధు పేరిట 10 లక్షల రూపాయలు ప్రకటించి రాష్ట్ర ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని అన్నారు.గత కాంగ్రెస్ పాలనలో దళితుల కోసం వేల కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి పథంలో నిలిపిన గౌరవం కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం బలిదానం చేసుకున్న కుటుంబాలకు వెంటనే పెన్షన్ ప్రకటించి తెలంగాణ రుణం తీర్చుకో కుండా ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నాడని అన్నారు. ఈ పాపం ఊరికే పోకుండా త్వరలోనే కాంగ్రెస్ జెండా ఎగిరే కాలం వస్తుందని అన్నారు. యువ రక్తం తో ఉరకలెత్తే పరిగెత్తే గుర్రంలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మిగులు భూములను అర్హులైన వారందరికీ ఇవ్వాలని అన్నారు కాంగ్రెస్ పాలనలో దళితులకే కాకుండా ప్రతి వారికి సంక్షేమ పథకాలు అందేవిధంగా ముందుకు సాగుతుందని అన్నారు. నీళ్ల నిధులు నియామకాల ని మొదలు పెట్టిన కేసీఆర్ ఇప్పటివరకు ఏ ఒక్కటి పూర్తి చేయని ముఖ్యమంత్రిగా మిగిలిపోయాడు అని సెంట్రల్ ప్రభుత్వం నుండి వచ్చే నిధులతోనే కాలం గడుపుతూ రాష్ట్రాన్ని దోచుకుంటూ కుటుంబాన్ని బాగా చేస్తున్నాడే తప్ప తెలంగాణను తుంగలో తొక్కుతున్నారని ఎద్దేవా చేశారు. దళితులు గిరిజనుల ఆత్మగౌరవాన్ని నింపడం కోసం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఈనెల 18న రావిరాల లో నిర్వహించే దళిత గిరిజన ఆత్మగౌరవ దండోరా సభను జయప్రదం చేయాలని వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కి శ్రీకాంత్ జిల్లా నాయకులు పోశాల వెంకన్న ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మలపాక సమ్మయ్య గుంటి కుమారస్వామి వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు చిదురాల కుమారస్వామి కొండేటి బాలకృష్ణ ఎర్ర శ్రావణ్ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర శ్రీకాంత్ మహేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం ప్రారంభం



**డెస్క్,నేటిధాత్రి:** జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ చైర్మన్ నందికొండ నర్సింగ్ రావుఅధ్యక్షతన జిల్లా కోర్టు న్యాయ సేవా సదనం బిల్డింగ్లో "ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరము ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ నందికొండ. నర్సింగ్ రావు మాట్లాడుతూ " ఈ శిబిరంలో కోర్టు మహిళా సిబ్బంది ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు చేయించుకోవాలని తద్వారా ముందుగానే క్యాన్సర్ వ్యాధి లక్షణాలను తెలుసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చునని తెలిపారు. క్యాన్సర్ పై ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని,ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ లో డిజిటల్ మామోగ్రఫీ మరియు డాక్టర్ కన్సల్టేషన్ ఉంటుందని,ఈ చక్కటి అవకాశాన్ని ప్రతి ఒక్క మహిళా కోర్టు సిబ్బంది, మహిళా న్యాయవాదులు ఉపయోగిం చుకోవాలని తెలియజేశారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి ఒమెగా బన్ను హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చరణ్జిత్ రెడ్డిని అభినందించి,ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీమతి పి.ముక్తిద, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ జి.వి.మహేష్ నాథ్ మరియు ఇతర న్యాయమూర్తులు, ఒమెగా బన్ను హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చరణ్ జిత్ రెడ్డి,డాక్టర్ కరిష్మా, హాస్పిటల్ మార్కెటింగ్ టీం,హాస్పిటల్ నర్సులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.ఈ ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరంలో సుమారు 80 మంది మహిళా సిబ్బంది మరియు న్యాయవాదులు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవడం జరిగింది.

# దళిత బందు సభకు

**ఖానాపూరం,నేటిధాత్రి:** మండలం నుండి భారీగా తెరాన కార్యకర్తలు బయలుదేరారు,దళిత,సామాజిక వర్గాల అభివృద్ధి కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా హుజూరాబాద్ నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో చేపట్టిన దళితబందు పంపిణీ కార్యక్రమానికి ఖానాపురం మండలవ్యాప్తంగా ప్రత్యేక బస్సుల్లో జిల్లా ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్,ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,జడ్పీటీసీ బత్తిని స్వప్న-శ్రీనివాస్ గౌడ్,మండలపార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర్సయ్య,సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, సర్పంచులు బాషబోయిన ఐలయ్య,గుగులోతు సుమన్,లావుద్య రమేష్,బోడ బాలరాజు,భూస అశోక్,భూక్య వెంకన్న,రైతుబంధు కన్వీనర్ వెజెల్ల కిషన్ రావు,షేక్ మౌలానా,మర్రి రామస్వామి,మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్,గ్రామపార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్,పై%శీ%డ్ల యాదగిరి,నేలమర్రి నాగరాజు,సొసైటీ డైరెక్టర్ సొంటి లక్ష్మణ్,నాయకులు బోడ దేవా,జాటోతు బాలు, పసునూరి వెంకటేశ్వర్లు,జంగిలి బాబు,అహ్మద్, గొంది నర్సయ్య,సోమారపు రాజశేఖర్,అల్లావుద్దీన్, తదితరులు కదిలి వెళ్లారు.

# బేబీ హన్సికకు తెలుగు బుక్ అఫ్ రికార్డ్స్‌లో చోటు




**డెస్క్,నేటిధాత్రి:** హైదరబాద్‌కు చెందిన గరుడపల్లి బేబీహన్సిక ,(తండ్రి గరుడపల్లి శివప్రసాద్ వ్యాపారి, తల్లి స్రవంతి గృహిణి ఈ చిన్నారి తన జ్ఞాపిక శక్తితో 100 దేశల జాతీయ జండాలను చూసి వాటి పేర్లను చెప్పడం కేవలం 63 సెకండ్ల వ్యవధిలో వల్లించడం అందరిని ఆశ్చర్యపరిచినది. ఈ చిన్నారిని అభినందిస్తూ.. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అదినేత డా: చింతపట్ల వెంకటాచారి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం మాట్లాడుతూ. అతి పిన్న వయసులో తన జ్ఞాపక శక్తితో చెప్పడం ద్వారా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు సూపర్ కిడ్స్ రికార్డ్స్ లో తన పేరుని నమోదు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకర్తిస్తూ .అవార్డుకి సంబంధిత సర్టిఫికేట్, జ్ఞాపిక, మెడల్, బాడ్జి ని బహూకరించారు, అవార్డు ని అందుకున్న ఆ చిన్నారి తల్లి, దండ్రులు ఇంప్రూవ్ మెమోరీ ఇన్స్టిట్యూట్ చీఫ్ మెమరీ ట్రైనర్ డా: అనిత కరుణ్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ మాకిన కరుణ్ కుమార్ శిక్షనను అబినందిస్తూ ...ఆనందాన్ని వ్యక్తపరచారు. ఈ కార్యక్రమం కోవిడ్ నిబంధాలను పాటిస్తూ నిర్వహించబడినది.

నేటిధాత్రి
# జిల్లాల అనుబంధం
మంగళవారం 17-08-2021

## ఉత్తమ యోగ గురువు అవార్డు అందుకున్న శ్రీనివాస్



**వరంగల్.నేటిధాత్రి:** ఆగస్టు 15 , 75 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ దాస్యం. వినయ్ భాస్కర్ చేతుల మీదుగా ఉత్తమ యోగా గురువుగా అవార్డు పొందడం జరిగిందని ప్రముఖ యోగా గురువు పోశాల. శ్రీనివాస్ తెలియజేశారు. కరోనా సమయంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్య వంతులుగా ఉండాలనే సదుద్దేశంతో వరంగల్ జిల్లా పర్యాటక శాఖ వారి సహకారంతో కాకతీయ హరిత హోటల్లో యోగా శిక్షణ తరగతులను నిర్వహిస్తూ.. లాక్ డౌన్ సమయంలో అన్నదాన కార్యక్రమాలతోపాటు మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను ఈ అవార్డును పొందడం జరిగిందని యోగా గురువు శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనంకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,కూడా చైర్మన్ మర్రి యాదవ్ రెడ్డి , మేయర్ గుండు సుధారాణి, అదేవిధంగా సీపీ తరుణ్ జోషి పాల్గొన్నారు.

# దళిత బంధు ప్రకటించకుంటే ఉద్యమాలే

- దళిత ముఖ్యమంత్రి అని చెప్పి దళిత ద్రోహిగా మిగిలిపోయిన కెసిఆర్.
- సబ్ ప్లాన్ నిధులు ఎక్కడ.
- దళిత బంధు పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్.
- అమరుల త్యాగాలు వృధా పోకుండా చేస్తాం.
- తెలంగాణ ఉద్యమంలో.అమరులైన కుటుంబాలకు పెన్షన్ ఇవ్వాలి.



**జనగామ,నేటిధాత్రి:** ఏడు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్ హుజురాబాద్ లో దళిత బంధు పేరిట దళిత డ్రామా ఆడుతున్నారని , తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 119 నియోజకవర్గంలో ఉన్న దళితులకు దళిత బంధు ప్రకటించినట్లయితే కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమ జ్వాల నిర్వహిస్తామని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగా రాఘవ రెడ్డి దుయ్యబట్టారు. జనగామ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జంగా రాఘవరెడ్డి పాల్గొని మాట్లాడారు. హుజూరాబాద్ నియోజకవర్గం లో ఎన్నికల కోడ్ వస్తుందని దళితులను మభ్యపెట్టేందుకు దళిత బంధు స్కీం ప్రకటించి ఎన్నికల డ్రామా ఆడుతున్నారని అన్నారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో దళితులకు ఇస్తామన్న 3 ఎకరాల భూమి ఇవ్వకుండా నిప్పు మీద నీళ్లు పోసే విధంగా దళిత బంధు పేరిట 10 లక్షల రూపాయలు ప్రకటించి రాష్ట్ర ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని అన్నారు.గత కాంగ్రెస్ పాలనలో దళితుల కోసం వేల కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి పథంలో నిలిపిన గౌరవం కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. 59 సంఘాలుగా ఉన్న రాష్ట్రంలో అర్హులందరికీ న్యాయం చేయకుండా రాష్ట్రాన్ని దోచుకొని ఎన్నికలు ఉన్న చోట ఏదో ఒక స్కీమ్ పెట్టి ప్రజల పాలిట యముడు గా వ్యవహరిస్తున్నాడు అని అన్నారు. పాలనలో దుర్గ 5 సంవత్సరాల నుండి ఎంతో మంది ఇచ్చిన ఘనత కాంగ్రెస్కే దక్కుతుందని అన్నారు.కానీ తెలంగాణ రాష్ట్రం కోసం బలిదానం చేసుకున్న కుటుంబాలకు వెంటనే పెన్షన్ ప్రకటించి తెలంగాణ రుణం తీర్చుకో కుండా ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నాడని అన్నారు. ఈ పాపం ఊరికే పోకుండా త్వరలోనే కాంగ్రెస్ జెండా ఎగిరే కాలం వస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో పరుగెత్తే గుర్రం ఇలాంటి రేవంత్ రెడ్డి నాయకత్వం ఉంది.యువ రక్తం తో ఉరకలెత్తే పరిగెత్తే గుర్రంలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మిగులు భూములను అర్హులైన వారందరికీ ఇవ్వాలని అన్నారు కాంగ్రెస్ పాలనలో దళితులకే కాకుండా ప్రతి వారికి సంక్షేమ పథకాలు అందేవిధంగా ముందుకు సాగుతుందని అన్నారు.నీళ్ల నిధులు నియామకాల ని మొదలు పెట్టిన కేసీఆర్ ఇప్పటివరకు ఏ ఒక్కటి పూర్తి చేయని ముఖ్యమంత్రిగా మిగిలిపోయాడు అని అన్నారు.రాష్ట్రంలో 9 రేషన్ సరుకులతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందించి కన్నీటిని తుడిచి ఉందని అన్నారు.సెంట్రల్ ప్రభుత్వం నుండి వచ్చే నిధులతోనే కాలం గడుపుతూ రాష్ట్రాన్ని దోచుకుంటూ కుటుంబాన్ని బాగా చేస్తున్నాడే తప్ప తెలంగాణను తుంగలో తొక్కుతున్నారని ఎద్దేవా చేశారు. దమ్ముంటే వచ్చే నిధులను దుర్వినియోగం చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్న మొట్టమొదటి మోసగాడు కెసిఆర్ అని అన్నారు.హుజూరాబాద్ ఎన్నికల ప్రచారం కోసమే కానీ దళితులను బాగు చేస్తామని ఏనాడు లేదని ఎందుకుగా రాష్ట్రంలో ఉన్న 119 నియోజకవర్గాల లో ఉన్న దళితులు గిరిజనుల అందరికీ దళిత బంద్ ప్రకటించి ఉంటే రాష్ట్రవ్యాప్తంగా అగ్నిజ్వాల నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్ మాజీ మున్సిపాలిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి జనగామ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఉమాపతి రెడ్డి మాజీ జెడ్పీ చైర్పర్సన్ లకావత్ ధనవంతి లక్ష్మీనారాయణ టౌన్ పార్టీ అధ్యక్షులు బుచ్చిరెడ్డి ఫ్లోర్ లీడర్ మారబోయిన పాండుగారు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదేపాక రాంచందర్ స్టేట్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దిలీప్ రెడ్డి స్టేట్ ఓబీసీ సెల్ కో కన్వీనర్ చింతకింది మల్లేశం జనగామ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీరామ్ బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు కృష్ణమూర్తి ఎస్టీ సెల్ అధ్యక్షులు సంపత్ నాయక్ మహిళా అధ్యక్షురాలు ఇందిరా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానుక శివరాజ్ యాదవ్ కౌన్సిలర్ లు చంద్ర కళ రాజుగారు మంత్రి సుమలత శ్రీశైలం చందర్ మల్లేశం ఆంజనేయులు కమలమ్మ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాకా సత్యనారాయణ రఘునాథ్పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె రమేష్ కొత్త కరుణాకర్ రెడ్డి ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్ మాజీ కౌన్సిలర్ బుడ్డీ దయాకర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు జిల్లా కమిటీ అధ్యక్షులు సర్పంచ్ లు ఎంపీటీసీలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద యెత్తున పాల్గొన్నారు.

## శశికృష్ణను వెంటనే ఉరి తీయాలి

### డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అధ్యక్షులు



**హనుమకొండ జిల్లా,నేటిధాత్రి:** కాకాజీ కాలనీ లోని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ఆఫీసులో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అధ్యక్షులు మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో జరిగిన హత్యను తీవ్రంగా ఖండించారు . ఈ హత్య జరిగిన తీరును చూస్తుంటే పకడ్బందీగా వ్యూహరచన చేసి దళిత విద్యార్థినిని చంపినట్టుగా కనిపిస్తుంది . హత్య చేసిన శశికృష్ణ ను మరియు దానికి ప్రేరేపించిన మిగతా వారిని కూడా పోలీసులు విచారణ చేసి చట్టబద్ధంగా వెంటనే ఉరితీయాలి లేదా ఎన్కౌంటర్ చేయాలి. వరంగల్ జిల్లాలో ఇలా జరిగినప్పుడు వెంటనే ఎన్కౌంటర్ చేసినారు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో . అలాగే చేస్తే ఇంకొకరు చేయాలంటే కూడా భయపడతారు. కావున నిందితులు చట్టంలో ఉన్న లొసుగులను వాడుకొని బయటకు రాకుండ, వెంటనే ఉరి తీయాలి. ప్రభుత్వాలు కఠిన నిర్ణయాలు తీసుకొని వెంటనే ఎన్కౌంటర్ చేయాలి. రాష్ట్రాలలో దేశంలో దళితుల ఆడబిడ్డలకు అడుగడుగునా అన్యాయం జరుగుతుంది.బాధిత కుటుంబాన్ని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం డబ్బులు, ఇల్లు, ఉద్యోగం ఇచ్చి ఆదుకొని వారి కుటుంబానికి అండగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని మరియు ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ ను డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో , దేశంలో ఉన్న ఆడపిల్లలు వ్యక్తులను నమ్మాలి కానీ , అతి నమ్మకంగ వెళ్ళకూడదు. చాలా జాగ్రత్తగా ఉండాలి. కొందరు మగాళ్లు మృగాలై, ఆడపిల్లల మీద పైశాచికత్వం చూపి హత్య లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ విభాగం జనరల్ సెక్రటరీ శశికుమార్ నాయకులు కిరణ్ ,సాయి ,అనిత తదితరులు పాల్గొన్నారు

## వనస్థలిపురం బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరు



**హైదరాబాద్,,నేటిధాత్రి:** ఆగస్టు 16 :: వనస్థలిపురం పద్మావతి కాలని లో ఇటీవల జరిగిన సంఘ టనలో మరణించిన ఇద్దరు ప్రయివేటు కార్మికులకు కుటుంబ సభ్యులకు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కె.టి.ఆర్ ఆదేశాల మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేసిన ధ్రువ పత్రాలను నగర మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే డి. సుధీర్ రెడ్డి లు నేడు అందచేశారు. స్టార్మ్ వాటర్ డ్రెయిన్లో పూడిక పనులు నిబంధనలకు విరుద్ధంగా రాత్రి వేళలో కాంట్రాక్టర్ తీయిస్తుండగా మరణించిన శివ కుమార్ భార్య ధరణి శ్రావణ గౌరీ, అంతయ్య భార్య నల్లవెల్లి భాగ్యమ్మ లకు ఈ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరు పత్రాలను మేయర్ కార్యాలయంలో అందించారు. వనస్థలిపురం రైతు బాజార్ జై భవాని నగర్ కాలనీ లోని డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ లలో 702 నెంబర్ ఇంటిని శ్రావణ గౌరీ కి, 701 నెంబర్ ఇంటిని భాగ్యమ్మ లకు కేటాయించారు. ఇప్పటికే వీరికి ఒక్కొక్కరికి రూ. 17 లక్షల ఆర్థిక సహాయాన్ని అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్.బి.నగర్ జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీగా ఖాదర్ పేట



**చెన్నారావుపేట,నేటిధాత్రి:** 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ గ్రామ పంచాయితీ గా వరంగల్ జిల్లా చెన్నారావు పేట మండలం ఖాదర్ పేట గ్రామ పంచాయితీ పల్లె ప్రగతి లో అన్ని విధాలుగా అగ్రగామిగా నిలిచినందుకు గాను గ్రామ సర్పంచ్ అనుముల కుమారస్వామి పంచాయతీ కార్యదర్శి వీరన్నలకు జిల్లా కలెక్టర్ హరిత జిల్లా పరిషత్తు చైర్మన్ గండ్ర జ్యోతి ల చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ జడ్పీటిసి పత్తి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ తహసిల్దార్‌గా అవార్డు అందుకున్న హరికృష్ణ



**శాయంపేట,నేటిధాత్రి:** భారత 75 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా తహసీల్దారుగా జిల్లాలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను శాయంపేట తహసిల్దార్ హరి కృష్ణకు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, హనుమకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని ఆదివారం అంద జేశారు. శాయంపేట మండలంలో పెండింగ్లో ఉన్న భూవివాదాలు, రెవెన్యూ ప్రజా సమస్యల పరిష్కారానికి తహసిల్దార్ హరికృష్ణ ప్రత్యేక చొరవ చూపి సమస్యలు పరిష్కరిస్తూ, తహసీల్దార్గా చేసిన సేవలకు గాను జిల్లాలో ఉత్తమ తహసీల్దార్గా అవార్డు అందు కోవడం అధికారులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఉత్తమ తహసిల్దార్ హరికృష్ణను సన్మానించిన అధికారులు నాయకులు జిల్లాలో ఉత్తమ తహసిల్దార్ గా ఎంపికైన శాయంపేట తహసిల్దార్ పి హరికృష్ణను సోమవారం రెవెన్యూ సిబ్బంది, మత్స్యగిరి స్వామి ఆలయ చైర్మన్ సామల బిక్షపతి శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు. శుభాకాంక్షలు తెలియజేస్తూ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ డి భద్రు నాయక్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లవుడియా హేమ నాయక్, గ్రామ రెవెన్యూ అధికారులు బిక్షపతి, రామకృష్ణ, కృష్ణమూర్తి, రవీందర్, రామకృష్ణ హరికృష్ణ, రఘు, చైన్ మెన్ రఘు, అటెండర్లు ఆనందం, సంపత్ పాల్గొన్నారు.

## ప్రజా విజ్ఞప్తుల సత్వర పరిష్కారానికే ప్రజావాణి

- అదనపు కమిషనర్ సి. హెచ్.నాగేశ్వర్
- ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరణ.

**వరంగల్, నేటిధాత్రి:** ప్రజా విజ్ఞప్తుల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అదనపు కమిషనర్ సి. హెచ్. నాగేశ్వర్ అన్నారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో సోమవారం ప్రజా వాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అదనపు కమీషనర్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. అనంతరం అధికారులతో ప్రజా విజ్ఞప్తులు, ఫైళ్ల నిర్వహణ పనుల పురోగతిపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వివిధ సమస్యలపై విజ్ఞప్తులు సమర్పిస్తున్నట్లు, అట్టి సమస్యలపై సంబంధిత విభాగాల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మానవతా దృక్పథంతో త్వరితంగా పరిష్కరించాలన్నారు. సిటీజన్ బడ్డి ఆప్ యందు పెండింగ్ లో ఉన్న వినతులు తక్షణమే విభాగాధిపతులు వెంటనే వాటి పరిష్కార దిశగా కృషి చేయాలని అన్నారు..

**ఈ సందర్భంగా ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులో కొన్ని:**

1శాయింపేట, సాయి నగర్ కు చెందిన మాజీ కార్పొరేటర్ మిద్దెల బాబు గ్రీవెన్సు లో ఫిర్యాదు చేస్తూ సర్వే నెం.934, 935/2 ను హన్మకొండ శివారు గా తప్పుగా చూపి అక్రమంగా పొందిన భవన నిర్మాణ అనుమతిని రద్దు చేయాలని తన ఫి ర్యాదులో పేర్కొన్నారు. 2.ఇంటి నెం:11-26-199, పాత వార్త ఆఫీస్, ఎంజి రోడ్ కి చెందిన సుచరిత గ్రీవెన్సు లో ఫిర్యాదు చేస్తూ మాస్టర్ ప్లాన్ లో విధంగా 100 ఫిట్ల రోడ్డు విస్తరణలో తన గృహంలో కొంత భాగాన్ని కోల్పోయానని దానికి తగిన నష్ట పరిహారం ఇప్పించగలరని తన పిటిషన్ లో పేర్కొన్నారు. 3.ఇంటి నెం:35-4-426, ఎల్ఐసి కాలనీ, విద్యారణ్యపురి కి చెందిన చంద్రమౌళి గ్రీవెన్సు లో ఫిర్యాదు చేస్తూ వనపర్తి శంకర్ అనే అతను జి౦4 అంతస్తుల భవనం అక్రమంగా నిర్మిస్తు సెట్ బ్యాకు, ప్రహరీ గోడ, డ్రైనేజి విషయం లో ఇబ్బందులకు గురిచేస్తున్నారని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. 4హంటర్ రోడ్డుకు చెందిన సామల సదానందం గ్రీవెన్సు లో ఫిర్యాదు చేస్తూ హంటర్ రోడ్డు లో గల కాకతీయ ఫిజియోథెరపి కాలేజీ, ప్రహరీ గోడను అక్రమంగా నిర్మించారని కోర్టు ఆర్డర్ల ప్రకారం అక్రమ నిర్మాణాలను తొలగించాలని గ్రీవెన్స్ ఫిర్యాదులో పేర్కొన్నారు. 5.శంబునిపేట కి చెందిన కందగట్ల సరస్వతి గ్రీవెన్సు లో ఫిర్యాదు చేస్తూ సర్వే నెం.862/ఏ లో ఇంతకు ముందు కూల్చివేసిన ఆక్రమ నిర్మాణాన్ని మళ్ళీ పునఃనిర్మిస్తున్నారని, ఆ ఆక్రమ నిర్మానాన్ని ఆపివేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. 6ఇంటి నెంబరు:2-9-48/5, వికాస్ నగర్ కు చెందిన నరేందర్ గ్రీవెన్సు లో ఫిర్యాదు చేస్తూ తన ఇంటి ముందు వారు సిసి రోడ్ ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మించారు. సిసి రోడ్డు పునఃనిర్మించే సమయంలో ఇద్దరికీ సమానంగా సెట్ బ్యాక్ అయ్యేలా చూడాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. 7.ఇంటి నెం:15-10-51/1, రామన్నపేట, వరంగల్ కు చెందిన గారబు హనుమంతరావు గ్రీవెన్సు లో ఫిర్యాదు చేస్తూ తనకు గత 15 రోజుల నుండి త్రాగునీరు రావడం లేదని తాము మునిసిపల్ నల్లా పైననే ఆధారపడి ఉన్నామని తనకు తగిన పరిష్కారం చూపాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. 8.చెరువుల పరిరక్షణ కమిటీ సభ్యులు పెరుమళ్ళ లక్ష్మణ్ గ్రీవెన్సు లో ఫిర్యాదు చేస్తూ 19వ డివిజన్ సాయి గణేశ్ కాలనీ ప్రక్క గల్లీ లో 30 ఫిట్ల నాళాపై భఫర్ జోన్ లో నిబందనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

**ఈ సందర్భంగా స్వీకరించిన దరఖాస్తులు విభాగాల వారిగా:**

టౌన్ ప్లానింగ్ :20
ప్రజారోగ్య విభాగం:01
పన్నుల విభాగం:03
ఇంజనీరింగ్:03
మొత్తం:27

అనంతరం బల్దియా టౌన్ ప్లానింగ్ విభాగంలో డిసిపి గా పనిచేసస్తున్న డిసిపి గణేష్ హైదరాబాద్లో చికిత్స పొందుతూ నేడు మరణించినందున అధికారులు, సిబ్బంది 2 నిమిషాల పాటు మౌనం పాటించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎస్ఈ సత్యనారాయణ, సిటీ ప్లానర్ వెంకన్న, డి.ఎఫ్.ఓ. కిషోర్, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజి రెడ్డి, డిప్యూటీ కమీషనర్ లు జోనా,రవీందర్ యాదవ్, హెచ్.ఓ. ప్రిసిల్లా, ఈ.ఈ లు తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ కుటుంబానికి అండగా యువత



**చెన్నారావు పేట ,నేటిధాత్రి:** గ్రామానికి చెందిన ముద్దునూరి అశోక్ కరెంట్ ఎలక్ట్రిషియన్ పని చేస్తూ తన కుటుంబాన్ని పోషించు కుంటు న్నాడు. ఇటీవల నర్సంపేట లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా వైద్యుల నిర్లక్ష్యం వల్ల మృతి చెందారు.కాగా అశోక్ కి భార్య,ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు.కుటుంబ పెద్దగా ఉన్న అశోక్ మరణిం చడ ంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న కుటుంబానికి తమ వంతు ప్రయత్నం చేయాలని భావించి చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త కంది కృష్ణ చైతన్య,చెన్నారావుపేట గ్రామ 1 వ వార్డు మెంబర్ రాసమల్ల సతీశ్,అడుప రమేశ్ లు కలిసి హెల్ప్ టూ అశోక్ ఫ్యామిలీ అనే వాట్సాప్ గ్రూప్ ని క్రియేట్ చేసి,ఆర్థిక సహాయంగా వచ్చిన రూపాయలను మృతుడి కుటుంబానికి అందజేయాలని అనుకున్నారు.అలా గ్రూప్ క్రియేట్ చేశాక చెన్నారావుపేట గ్రామానికి చెందిన యువత,గ్రామస్థులు,అలాగే వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమకు తోచినంత సహాయం చేసారు.అలా వచ్చిన రూపాయలు మొత్తం 61900 రూపాయలను సోమవారం మృతుడి కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా కంది కృష్ణ చైతన్య,రాసమల్ల సతీశ్,అడుప రమేశ్ లు మాట్లాడుతూ అందరికి సుపరిచితుడైన అశోక్ అకాల మరణం చెందడం మాకు దిగ్భ్రాంతిని కలిగించిందని,వారి కుటుంబాన్ని ఆదుకోవాలనే తలంపుతో ఒక గ్రూప్ క్రియేట్ చేయగా ఆర్థిక సహాయం చేసిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.అలాగే అశోక్ ఫ్యామిలీ కి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గొడిశాల మల్లయ్య,ఒంటరి రాములు, బొనగల శ్రీను, ఉప్పునూతుల రాజు,ననుమాస సాయి,బాధావతు రవి నాయక్,మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దళితులపై దాడులే సంక్షేమమా..?

### : డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



**హనుమకొండ జిల్లా,నేటిధాత్రి:** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు డాక్టర్ పెరమండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు పాల్వాయి నగేష్ మాదిగ పైన దాడి అమానుషం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తి చూపిన నగేష్ పై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి. ఈ రాష్ట్రంలో దళితులకు ప్రశ్నించే హక్కు లేదా, ఇలాంటి దారుణమైన ప్రభుత్వాలను ఇప్పటి వరకు చూడలేదు. ఓ పక్క దళితుల మీద ప్రేమ అంటూ చెబుతున్న సీఎం కేసీఆర్ పాల్వాయి నగేష్ పైన దాడి జరిగింది, దీనికి మీ సమాధానం ఏంటి , తుంగతుర్తి ఎమ్మెల్యే ఈ విధమైన దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని పలుమార్లు సోషల్ మీడియా ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేసినా, పట్టించుకోకపోవడం వల్లే ఈ రోజు నగేష్ పైన దాడి చేసి చంపటానికి చూసినారు. సమయానికి గ్రామంలోని వాళ్ళు చూడటం వల్ల దుండగులు వదిలిపెట్టి పారిపోయారు. ఈ దారుణమైన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాము.

నేటిధాత్రి



## మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ



**చెన్నారావు పేట-నేటిధాత్రి:** చెన్నా రావుపేట మండలంలోని అక్కలచెడ గ్రామానికి చెందిన మాడ ప్రభాకర్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు.కాగా ప్రభాకర్ రోజువారీ కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించు కునేవాడు .ప్రభాకర్ భార్య చిలుకమ్మ వికలాంగురాలు.నిరుపేద కుటుంబానికి చెందిన ప్రభాకర్ మరణించడం తో,ఇట్టి విషయం గురించి స్థానిక నాయకులు చెన్నారావుపేట మండల టి.ఆర్.ఎస్.నాయకుడు కంది కృష్ణ చైతన్య దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి 50 కేజీల బియ్యాన్ని పంపించ గా,స్థానిక నాయకులు ఆ బియ్యాన్ని మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు గుర్రాల వసంత,కొత్త వినోద,వార్డు సభ్యుడు అనిల్,నాయకులు పడిదం రాజేందర్,బాధావతు రవి,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నోట్ బుక్స్, టిఎల్ఎంచార్ట్స్, మాస్కులు పంపిణీ



**నడికూడ నేటిధాత్రి:** మండలం లోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఒకటవ తరగతి విద్యార్థుల ఇంటికి వెళ్లి వర్ణమాల చార్ట్స్, ఆల్ఫాబెట్ చార్ట్స్, ఒక నోట్ బుక్, పెన్సిల్, షార్ప్ నర్, మాస్కులు సోమవారం రోజున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ కోవిడ్ కారణంగా పాఠశాలలు సంవత్సరన్నర కాలంగా ప్రత్యక్ష బోధన జరగడం లేదని, దీనివలన ముఖ్యంగా ప్రాథమిక స్థాయి విద్యార్థులకు నష్టం ఎక్కువగా జరుగుతుందని అన్నారు. చార్ట్స్ ఇవ్వడం వలన తల్లిదండ్రులు తమ పిల్లల విద్య పట్ల శ్రద్ధ తీసుకుంటారని చెప్పారు. అదేవిధంగా మాస్కుల యొక్క ప్రాముఖ్యతని తెలియజేస్తూ మాస్కులు పంపిణీ చేయడం, కరోనా నిబంధనలు తెలియజేయడం జరిగిందని అన్నారు. ఆగష్టు 1వ తేదీ నుండి 1,2 వ తరగతి విద్యార్థులకు టి సాట్ నిపుణ ఛానల్ లో పాఠాలు వస్తున్నాయన్నారు. ప్రభుత్వం కరోనా నిబంధనలను పాఠశాలలో అమలు చేస్తూ, విద్యార్థులకు టీకాలు వేసి పాఠశాలలు తెరిచి ప్రత్యక్ష బోధనకు అనుమతి ఇవ్వాలని ఈ సందర్భముగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్య ,తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకుడి జన్నదిన వేడుకలు



**చిట్యాల,నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపెల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో టీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు సిరికొండ ప్రశాంత్ పుట్టిన రోజును ఘనంగా నిర్వహించారు, టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు జన్నె యుగేందర్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా యుగేందర్ మాట్లాడుతూ సిరికొండ ప్రశాంత్ కేటీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు కట్కూరి రాజేందర్, శనిగరపు మహేష్, మొలుగూరి రాకేష్, దాసారపు మహేష్,ఆరెపెల్లి లక్ష్మణ్, మైదం నవీన్, కట్కూరి రాజు,తదితరులు పాల్గొన్నారు

## దళిత బంధు కార్యక్రమానికి మల్కాజ్గిరి నాయకులు



మల్కాజ్గిరి (మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా), (నేటిధాత్రి): సోమవారం హుజురాబాద్ లో దళిత బంధు పథకాన్ని ప్రారంభిస్తున్న ముఖ్య మంత్రి కేసీఆర్ కార్యక్రమానికి మల్కాజ్గిరి నియోజకవర్గానికి నుండి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆధ్వర్యంలో ఆనంద్ బాగ్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మల్కాజిగిరి నుండి హుజురాబాద్ కు భారీ ర్యాలీగా బయలు దేరిడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, జితేంద్ర నాథ్,మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్ నాయకులు బద్దం పరిశురాం రెడ్డి,జీవగన్, రావుల అంజయ్య, పిట్ల శ్రీనివాస్,సతీష్ కుమార్, రాముయాదవ్, గుండా నిరంజన్, ఉపేందర్ రెడ్డి,మోహన్ రెడ్డి, కొలుముల లక్ష్మణ్ రావు,కృష్ణ మూర్తి గౌడ్,సంతోష్ రాందాస్, అమినుద్దీన్, భాగ్యనంద్ రావు,ప్రసాద్ యాదవ్,నహీం ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

## 124 లక్షల రూపాయలతో పైప్లైన్



కూకట్పల్లినేటి ధాత్రి: సోమవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు ఓల్డ్ బోయిన్పల్లి లోని ఆర్ ఆర్ నగర్ రోడ్ నెంబర్ 4 నుండి శంకర్ ఎంక్లేవ్ వరకు 124 లక్షల రూపాయలతో పైప్లైన్ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు మాట్లాడుతూ... ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలు తెలంగాణ రాష్ట్రం అవతరించిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ,మంత్రి కేటీఆర్ గారి ఆధ్వర్యంలో అభివృద్ధి జరు గుతు ంద ని..బోయి న్పల్లి లో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని.. చెరువులకు పునర్వైభవం వచ్చే దిశగా అడుగులు పడుతున్నాయని భవిష్యత్తులో మురుగునీటి లేని చెరువుల లక్ష్యంగా నియోజకవర్గం లోని అన్ని చెరువుల వద్దల నిర్మాణ ంతో మనం చూస్తామని అన్నారు.హస్మత్ పేట చెరువు అభివృద్ధి .సుం దరీకరణ పనులు జరుగుతున్నాయని అతికొద్ది రోజుల్లోనే ఇది పూర్తి చేసుకుని మరియు బోయిన్పల్లి డివిజన్ లోనే కాకుండా నియోజకవర్గంలో స్మశాన వాటికలను పార్కులు తలపించే విధంగా తీర్చిదిద్దుతామని.. ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని అనడంలో సందేహం లేదు అని..అన్నారు.. అలాగే స్థానికులు కోరికమేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు 15 లక్షల రూపాయలు నిధులను అక్కడికక్కడే మంజూరు చేశారు...ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారి సహాయ సహకారాలతో డివిజన్ను ఎంతో అభివృద్ధి చేసుకున్నామని.చిన్న చిన్న పనులు ఉన్నా..అవి కూడా త్వరలో పూర్తి చేసి ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతామని అన్నారు.

## ప్రయనికుడిని ఆపదలో ఆదుకున్న పోలీసులు



**చెన్నారావు పేట -నేటిధాత్రి:** నర్సంపేట నుండి తొర్రూర్ వెళ్తున్న ఆర్ టి సి బస్ లో ప్రయాణిస్తున్న ప్రయాణికుడు మునుగురి నారాయణ గ్రామం దమ్మన్న పేట తనకుతూరుని సోషల్ వెల్ఫేర్ ఈనుగుర్తి పాఠశాలలో ప్రవేశం కోసం తీసుకొస్తున్న క్రమంలో నర్సంపేటలో తొర్రూర్ బస్ లో ప్రయాణిస్తున్న నారాయణ పార్స్ బస్ లో పోయినది అని కాండక్టర్ కు తెలుపగ చెన్నారావు పేట పోలీసు స్టేషన్ సమీపంలోని బస్ అవి ప్రయాణికుల వద్ద పోలీసులు చూడగా దొరకలేదు చాలా దూరం వెళ్ళవలసిన నారాయణ కు చేతిలో రూపాయి లేదు తన పార్స్ లో 4000వెల పోయాయి బాధలో ఉన్న నారాయణ కు మేము సైతం అంటూ ముందుకు వచ్చిన పోలీసులు కానిస్టేబుల్ లు దొమ్మటి తిరుపతి స్వామి నాయక్ సురేష్ శ్రీలత 1000/ రూపాయలు ఆర్థిక సహాయం అందించాగా ప్రయాణికులు మరో 1000/ రూపాయలు అందించిన పోలీసులు మనోదర్యం కల్పించారు పంపించారు

## కేసీఆర్ సభతో ప్రతిపక్షాల్లో వణుకు



**చెన్నారావు పేట -నేటిధాత్రి:** హుజురాబాద్ సభకి వెళ్లే బస్ ని జెండా ఊపి ప్రారంభించిన జున్నుతుల రాంరెడ్డి,కంది కృష్ణ చైతన్య ముఖ్య మంత్రి కేసీఆర్ దళిత పక్షపాతి అని,దళిత బంధు పథకం ద్వార దళితుల్లో విప్లవాత్మక మార్పులు రావడం ఖాయమని చెన్నారావుపేట మండల మాజీ జెడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి ,మండల టి.ఆర్.ఎస్.నాయకులు కంది కృష్ణ చైతన్య లు అన్నారు. చెన్నారావు పేట మండల కేంద్రంలో హుజురాబాద్ ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు ప్రారంభోత్సవంవానికి సోమ వారం హుజురాబాద్ లో కేసీఆర్ సభకి చెన్నారావుపేట మండలం నుండి వెళ్లే బస్ ని వారిద్దరూ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన స్వలాభం కోసం పార్టీ మారిన ఈటెల ఓటమి చెందడం ఖాయమని,కేసీఆర్ సభతో ప్రతిపక్షాల్లో వణుకు మొదల యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కుమారస్వామి,నాయకులు కందకట్ల సాంబయ్య,మొగిలి కేశవరెడ్డి,ఆంగోతు వీరాసింగ్,కుసుమ నరేందర్,మంద జనార్దన్, బానోతు గణేశ్,పిండి భిక్షపతి,వార్డు సభ్యులు రాసమల్ల సతీశ్, జున్నుతుల శ్రీధర్ రెడ్డి,నమి%శీ%ద్ల సురేశ్,నర్మెట సాంబయ్య సొసైటీ డైరెక్టర్ జంగిలి బాబు కందిక పృధ్వీరాజ్ పైసా సారంగం రాజులపాటి ఐలయ్య,ఓరుగంటి రమేశ్,తెలంగాణ జాగృతి మండల అధ్యక్షుడు మూడు రమేశ్ నాయక్,గుగులోతు రాజు తదితరులు పాల్గొన్నారు. రాజు తదితరులు పాల్గొన్నారు

## 'ఛలోహుజూరాబాద్' దళిత బంధు పథకం



**మిర్యాలగూడ ,నేటిధాత్రి:** దళితుల ఆర్థిక స్వావలంబన, సాధికారతే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెలంగాణ దళిత బంధు పథకాన్ని కరీంనగర్ జిల్లాలో హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఇందిరానగర్ లోని శాలపల్లి వేదికగా నేడు ( సోమవారం) మధ్యాహ్నం 2గంట లకు లాంఛనంగా రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రారంభించను న్నారు. ఈ బృహత్ కార్యక్రమాన్ని తిలకించి దళిత జనోద్ధరణకు పాటుపడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపేందుకు మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి రెండు ఏసీ బస్సుల్లో 120 మంది ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హుజూ రాబాద్ కు బయల్దేరారు. క్యాంపు కార్యాలయం వద్ద బస్సులకు జెండా ఊపి శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాలుట్ల బాబయ్య , మాజీ సర్పంచ్ ఏడుకొండలు, కౌన్సిలర్లు అయోధ్య, గోవిందరెడ్డి, శ్రీను, మన్నెం శ్రీనివాస్ రెడ్డి, టీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి షోయబ్, సర్పంచ్ రవీందర్ నాయక్, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగను ఘనంగా నిర్వహించిన ప్రజలు



చెన్నారావు పేట-నేటిధాత్రి: మండల కేంద్రానికి చెందిన రాజీవ్ నగర్ కాలనీ గ్రామస్తులు బోనాల పండుగ ను గ్రామపెద్ద బర్ల దేవదాస్ ఆధ్వర్యంలో కరోనా నియమ నిబంధనలు భౌతిక దూరం పాటిస్తూ మస్కులు ధరించి ఘనంగా నిర్వహించారు గ్రామస్తులు బోనాలు పోచమ్మ తల్లికి సమర్పించి గ్రామ ప్రజలను. పడి పంటలను .మూగా జీవులను చల్లగా కాపాడుతల్లి అని మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

## బీజేపీ నాయకుల అరెస్ట్



**నేటిధాత్రి కాటారం:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పై మైనంపల్లి హన్మంతరావు వ్యాఖ్యలకు వ్యతిరేకంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి వెళ్తున్న బీజేపీ కాటారం మండల నాయకులను, బీజేవైఎం నాయకులని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బీసీ నాయకుడు అయిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు విమర్శలు చేయడం ఈ తెరాస ప్రభుత్వం కి బీసీ లపై ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని బండి సంజయ్ కి మైనంపల్లి హన్మంతరావు క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నేషనల్ బీసీ కమిషన్ కి పిర్యాదు చేస్తామని, అనుచితంగా మాట్లాడి బీజేపీ కార్పొరేటర్ పై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలని లేకుంటే చలో మల్కాజిగిరి కి పిలుపు ఇస్తామని అన్నారు.అరెస్టు అయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, దుర్గం తిరుపతి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగే రంజిత్ కుమార్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గంట అంకయ్య , కొండ రాజమల్లు, ఐత ప్రవీణ్ రెడ్డి ,కొండ బ్రహ్మం తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**నేటిధాత్రి, అంబర్ పేట్, హైదరాబాద్:** అంబర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివం రోడ్డు లో బస్సు వెనుక చక్రాల కింద పడి యువకుడి మృతి.ఉప్పల్ డిపో కి చెందిన ఆర్టీసీ బస్సు మెహిదీపట్నం నుండి ఉప్పల్ వైపు వస్తుండగా ద్విచక్ర వాహనంపై వస్తున్న అంబర్ పేట పటేల్ నగర్ కు చెందిన బండ్ల బాను ప్రసాద్(18) అనే యువకుడు బస్సును ఓవర్టేక్ చేయబోయి వెనుక చక్రాల కింద పడి మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న రాని బాగ్ అంబర్పేట సెక్టార్ ఎస్సై లింగం తెలిపారు మృతదేహాన్ని ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.

## అక్రమ అరెస్టులను ఖండించండి పుల్లన్న

**కొత్తగూడ, నేటి ధాత్రి:** పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు లో భాగంగా ఈరోజు16-8-2021 న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ల క్యాంప్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాలను నిర్వహించకుండా ముందస్తుగాన్యూ డెమోక్రసీ కార్యకర్తలు నాయకుల అరెస్టు లు చేయడం. అప్రజాస్వామికమని నార్త్ ఈస్ట్ తెలంగాణ రీజినల్ కమిటీ నాయకులు పుల్లన్న అన్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన ప్రజలపై ఫారెస్ట్ పోలీసు అధికారులు కలిసి దాడులు చేస్తూ భయభ్రాంతులను సృష్టించడమే కాక తప్పుడు కేసులు పెట్టి జైల్లో వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఏళ్లు గడుస్తున్నా సమస్య పరిష్కారానికి ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని ఇచ్చిన హామీ అమలు చెయ్యమంటే అక్రమ అరెస్టులకు పాల్పడడం దుర్మార్గమని అన్నారు. ఇల్లందులో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మధు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు వై. ప్రకాష,తుపాకీ నాగేశ్వరరావు,ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి సారంగపాణి, తోడేటినాగేశ్వరావు మాణిక్యం సర్పంచ్ కృష్ణ న్యూ డెమోక్రసీఇల్లందు మండల కార్యదర్శి పొడుగు నరసింహారావు ,చంద్రుగొండ లో ఎస్.కె ఉమర్ భద్రాద్రి కొత్తగూడెంపట్టణ కార్యదర్శి కందగట్ల సురేందర్ లనుఇంకా అనేక మందిని పోలీసులు అర్ధరాత్రి నుండి అరెస్టులకు కు పాల్పడ్డారని అనేకమంది ఇళ్లపై దాడులు చేశారని అన్నారు .ఎన్ని దాడులు చేసిన కేసులు పెట్టిన పోడు భూములు సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాను.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**చెన్నారావు పేట -నేటిధాత్రి:** మండలంలోని అక్కలచెడ గ్రామానికి చెందిన మాడ ప్రభాకర్ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి 5100/- ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ఎల్లప్పుడు హెల్పింగ్ హ్యాండ్స్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు పెండ్యాల రమేష్ ఒంటరి రాములు పులిశెరు రాజేందర్ మహమ్మద్ వహీద్ ముత్యం రాజు పాలడుగుల నాగరాజు పడిదం రాజేందర్ పడిదం అనిల్ మహమ్మద్ జావీద్ పాలడుగుల రవి పాల్గొన్నారు

## అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి వేడుకలు



**శాయంపేట,నేటిధాత్రి:** భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి మూడవ వర్ధంతి వేడుకలను శాయంపేట మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో, ఓబిసి జిల్లా కార్యదర్శి ఉప్పు రాజు, మండల ప్రధాన కార్యదర్శి నరహరశెట్టి రామకృష్ణ అటల్ బిహారి వాజ్‌పేయి చిత్రపటానికిజి నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఓబీసీ జిల్లా కార్యదర్శి రాజు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ ప్రచారక్ గా జీవితం ప్రారంభించి, రాజకీయాల్లో అత్యున్నత పదవి చేపట్టి పాకిస్తాన్ లాంటి శత్రు దేశాలను గడగడలాడించిన, ఒక ఓటును అక్రమంగా కొనలేక తన ప్రభుత్వాన్ని తృణప్రాయంగా వదులు కున్న మహానేత అటల్ బిహారి వాజ్పేయి అన్నారు. మూడు సార్లు ప్రధాని పదవి చేపట్టి సొంతంగా ఇల్లు కూడా కొనుకోని నిస్వార్థ నాయకుడు భారతమాత నిజమైన పుత్రుడు అటల్ బిహారీఅని మండల ప్రధాన కార్యదర్శి నరహరశెట్టి రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాసాని విద్యాసాగర్, వనం దేవరాజు, మండల కార్యదర్శి బత్తుల రవి, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి, బూత్ అధ్యక్షులు బాసనీ నవీన్, కదారి చంద్రమౌళి, కోమటి శేఖర్, మేకల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ పై అనుచిత వ్యాఖ్యలు



**నాగారంనేటిదాత్రి:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ గారి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిఆర్ఎస్ ఎమ్మెల్యే మైనంపల్లి కి వ్యతిరేకంగా నాగారం మునిసిపాలిటి ఆధ్వర్యంలో రాంపల్లి చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఘనపురం శ్యామ్ సుందర్ శర్మ గారు మాట్లాడుతూ జిహెచ్ఎంసి కార్పొరేటర్ శ్రవణ్ పై హత్యాయత్నం చేసిన మైనంపల్లి మరియు రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు మైనంపల్లి పై రౌడీషీటర్ ఓపెన్ చేసి అరెస్ట్ చేయాలని వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మునిగంటి సురేష్,4వ వార్డు కౌన్సిలర్ బుధవారం లక్ష్మి, మాజీ ఎంపీటీసీ తరిగొప్పుల బలరాం, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రామారం మహేందర్ గౌడ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు బుధవారం వేణుగోపాల్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శులు కొండబోయిన నాగరాజు, రామక్కపేట రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నెల్లుట్ల రవి, కార్యదర్శి జమ్మల ప్రవీణ్, సీనియర్ నాయకులు కొండేటి నరసింహారెడ్డి, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి జమ్మల మధు, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షులు భువనేశ్వరి, కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండేటి లక్ష్మారెడ్డి ,యువ మోర్చా అధ్యక్షులు ఏనుగు మహేందర్ రెడ్డి, జిల్లా యువ మోర్చా కార్యవర్గ సభ్యులు కొమ్ము ఎల్లం,యువ మోర్చా ప్రధాన కార్యదర్శి రామారం గిరి గౌడ్, యువ మోర్చా ఉపాధ్యక్షులు లక్ష్మణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హరివిల్లు- కవి భూషణ్ పురస్కారానికి ఎంపిక



**నేటిధాత్రి కాటారం:** స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవాల్లోభాగంగా జరుపుకుంటున్న శుభ తరుణంలో భద్రాద్రి రామయ్య కొలువైన భద్రాచలంలో భద్రాద్రి సాహితీ వేదిక రూపొందించిన హరివిల్లు అనే నూతన ప్రక్రియలో 300ల పై చిలుకు పద్యాలు రాసినందుకు కవి, రచయిత, గాయకులు పుల్లూరి నాగేశ్వర్ కు కవి భూషణ్ పురస్కారంకు ఎంపికయ్యారు.(ఆన్లైన్ లో) అక్షర సేద్యం చేస్తున్న నాగేశ్వర్ పుల్లూరి ఇప్పటి వరకు ఎన్నో పుర స్కారాలు అందుకోవడం జరిగింది.కవి మిత్ర, కవిరత్న, కవి భూషణ్,శత తేనియ, పంచ తేనియ సంహిత కలం పేరు తో అనేక రకాల పద్య,గద్య,వచన, గేయం, గజల్స్, సంభాషణ,కథ, కథానిక, ఇలా తెలుగు సాహిత్యంలో ఉన్న ప్రతి ప్రక్రియలో సాహిత్యాన్ని పండిస్తూ పాఠకులను అలరిస్తున్నారు. ఇప్పటి వరకు అన్ని పద్య ప్రక్రియల్లో ఆటవెలది, తేటగీతి,కందం,సీసం ,తేనియలు, హరివిల్లు,పంచరవళి,ఇలా ఆసుకవిత (అప్పటి కప్పుడు సందర్భాను సారంగ పద్యం రాయడంలో కవి నాగేశ్వర్ దిట్ట ఇలా సాహిత్య సేవ లో అనునిత్యం పద్యాలు రాస్తూనే ప్రజల్లో చైతన్యం తేవడం సామాజిక అంశాలపై (కరోనా, సుభాషితాలు, హితోక్తులు)ఇలా అంశమేది అయినా అవలీలగా పద్యం ఛందోబద్ధమైన నియమాలతో రాసి నాగేశ్వర్ రావు అలరించడం జరుగుతుంది. ఇప్పటి వరకు దాదాపు 2000 పద్యాలు రాయడం జరిగిం దన్నారు. అమృతోత్సవాల్లో భాగంగా ఈ అవార్డును అందుకోవడం ఆనందంగా ఉందని కవి నాగేశ్వర్ తెలిపారు. కాటారం మండలంలోని ప్రభుత్వ కళాశాలలో ప్రయోగశాల సహాయకుడిగా విధులను నిర్వహిస్తున్న కవి నాగేశ్వర్ కళాశాలకు ఇంతటి ఘనతను చేకూర్చడం ఆనందంగా ఉందని ప్రిన్సిపాల్ గోవర్ధన్ తెలిపారు.

నేటిధాత్రి

వరంగల్ హన్మకొండ

17-08-2021 మంగళవారం



# మైనంపల్లి హనుమంతరావు దిష్టిబొమ్మ దగ్ధం

హసన్ పర్తి,నేటిధాత్రి: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దిష్టిబొమ్మను హసన్ పర్తి పట్టణ సెంటర్ లో రో దిష్టిబొమ్మను బిజెపి నేతలు దగ్ధం చేశారు. ఈ సంధర్బంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గురుమూర్తి శివ కుమార్ మాట్లాడుతూ మైనంపల్లి మతిస్థిమితం లేని మాటలు మాట్లాడి పిచ్చివాడిలి ప్రవర్తిస్తున్నాడని వైద్య పరీక్షలు చేయించుకోమని హెచ్చరించారు. నోటికొచ్చిందల్లా మాట్లాడితే భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు చూస్తూ ఊరుకోమని వెంటనే మైనంపల్లిని బర్తరఫ్ చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు కొనసాగుతాయని హెచ్చరించారు.. ఈ ధర్నాలో రాష్ట్ర నాయకుడు మారపల్లి రామచంద్రారెడ్డి ,డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశం కర్,ప్రధాన కార్యదర్శులు తంగలపల్లి రమేష్, మట్టేడ సుమన్,బిజేవ్మెయం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్యాంసుందర్,జిల్లా అధికార ప్రతినిధి కందుకూరి సాయ్ చందు,డివిజన్ కార్యదర్శి ఇమ్మడి కరుణాకర్,సీనియర్ నాయకులు తాళ్ల రమేష్,ఆలేటిసత్యప్రకాశ్, దాదిమధుసూదన్ నాయకులు వెలిగేటి తిరుపతి రెడ్డి,బోడ సారంగపాణి,సాయిరామ్, వినీత్,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఏడిఏ అక్రమాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

## అఖిలపక్ష పార్టీలు రైతు సంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదు



వరంగల్ జిల్లా ప్రతినిధి, నేటిధాత్రి : నర్సంపేట ఏడిఏ శ్రీనివాసరావు అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి అవినీతికి పాల్పడిన శ్రీనివాసరావు ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం అఖిలపక్ష పార్టీల నాయకులు, రైతు సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ నర్సంపేట ఏడిఏ శ్రీనివాసరావు గత ఏడు సంవత్సరాలుగా నర్సంపేటలో విధులు నిర్వహిస్తున్న సమయంలో, ప్రభుత్వం ద్వారా వచ్చిన సబ్సిడీ ట్రాక్టర్ ల విషయంలో , రైతుల వద్ద లక్షల రూపాయలు లంచాలుగా తీసుకొని ట్రాక్టర్లు మంజూరు చేశారని అలాగే ట్రాక్టర్ యాజమాన్యాలతో ఒప్పందం కుదుర్చుకొని లక్షల రూపాయల అవినీతికి పాల్పడ్డాడని ఆరోపించారు. ఫర్టిలైజర్ షాపుల యజమానులు ప్రతి సంవత్సరం తమ షాపులు రెన్యువల్ కోసం అనుమతి పొందాలంటే ఒక్కో దుకాణానికి 15 వేల నుండి 20 వేల రూపాయలు చెల్లించిన వారికి మాత్రమే రెన్యూవల్ చేయటం జరుగుతున్నదని లేదంటే అనేక కుంటిసాకులతో యాజమాన్యాలను వేధింపులకు చేస్తున్నాడని తెలిపారు. అలాగే ప్రభుత్వం ద్వారా వచ్చిన సబ్సిడీ పరికరాలు రైతులకు ఇచ్చే విషయంలో కాంట్రాక్టర్లతో ఒప్పందం కుదుర్చుకుని నాణ్యత ప్రమాణాలు లేని పరికరాలను రైతులకు అంటకట్టారని అలాగే డివిజన్ వ్యాప్తంగా కల్తీ విత్తనాలు పురుగుమందులు అమ్మిన వ్యాపారుల నుండి లక్షల రూపాయలు లంచం తీసుకుని వారిపై ఎలాంటి కేసులు లేకుండా చేయడం జరిగినదని, గత సంవత్సరం దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో రైతుల అంగీకారంతో యితర ప్రాంతం నుంచి మిర్చి నారు తీసుకొచుకొని అమ్ముకుంటున్న వారిని పట్టుకొని ఆ మిర్చి నారు నకిలీదని వారి వద్ద రెండు లక్షల రూపాయలు నగదును తీసుకొని పోయి వారిని నానా ఇబ్బందులకు గురి చేసి మళ్లీ వారి వద్ద అదనంగా రెండు లక్షల రూపాయలు తీసుకోవడం జరిగినదన్నారు. గత సంవత్సరంన్నర క్రితం రాష్ట్ర ప్రభుత్వం రైతుల మొక్కజొన్నలను మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేసే సందర్భంలో గ్రామాలలో సెంటర్ లు ఏర్పాటు చేసి కొనుగోలు చేసిన సందర్భంలో రైతులకు రావలసిన గోనె సంచుల డబ్బులు కొందరి రైతులకు మాత్రం చెల్లించి మిగతా రైతుల డబ్బులు మెజార్టీ గా తమ ఎకౌంట్లో జమ చేసుకున్నారని, అలాగే రవాణా చార్జీలు మొత్తం కాంట్రాక్టర్ ద్వారా తమ ఎకౌంట్లో జమ చేసుకొని ఏ ఒక్క రైతుకు కూడా రవాణా చార్జి డబ్బులు చెల్లించలేదని సుమారు రెండున్నర కోట్ల రూపాయలను తమ ఎకౌంట్లో జమ చేసుకున్నారని ఆరోపించారు. గత నెల రోజులుగా క్రితం నెక్కొండ మండల వ్యవసాయ అధికారి సంపత్ రెడ్డి ఒక ఫర్టిలైజర్ వ్యాపారి నుండి రెన్యూవల్ కోసం పదివేల రూపాయలు లంచంగా తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిన సమయంలో ఎడిఎ శ్రీనివాసరావు తీసుకోమంటే నేను తీసుకున్నానని తమ వాంగ్మూలం ఏసీబీ అధికారులకు ఇచ్చారని తెలుపుతూ ఏడిఏ శ్రీనివాసరావు నేటికి అరెస్ట్ చేయకుండా వదిలేశారని అన్నారు. నెక్కొండ ఏవో ఏసీబీకి ట్రాప్ అయిన సందర్భంలో ఏఓ సంపత్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఏ డి ఏ శ్రీనివాసరావుపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు మోడెమ్ మల్లేశం మల్లేశం, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎలకంటి రాజేందర్ తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమిడి శ్రీనివాస్, జిల్లా నాయకులు ఓదెల రాజయ్య, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కుమారస్వామి , నల్లగొండ రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల సమస్యలన్నింటిని పరిష్కరిస్తా



కాజీపేట, నేటిధాత్రి: ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ దృష్టికి బాసిత్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల సమస్యలను తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ అశోక్ యాదవ్ అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండీ. అజార్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు కార్పొరేటర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో నీరు నిలువకుండా మొరం నింపి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు పెరుమాండ్ల సాంబమూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభ పాటవ పోటీలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు కార్పొరేటర్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శమంతకమణి,ఎండీ. గౌసీయోద్దీన్, రాజు, వాణిశ్రీ, సతీష్, అనిత, మనోహర్, స్వాతి, మహేందర్, విద్యాసాగర్, సరిత, జనార్దన్ రెడ్డి, ఉదయ్, భాగ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్‌ని మళ్ళీ మొదలు

వరంగల్ జిల్లా ,నేటిధాత్రి: ప్రతీ సోమవారం జిల్లా స్థాయి అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో అందుబాటులో ఉండాలని కలెక్టర్ హరిత అన్నారు ,కరోనా వైరస్ వల్ల తాత్కాలికంగా రద్దు చేసిన గ్రీవెన్స్‌ని ఈరోజు నుండి మళ్ళీ నిర్వహిస్తున్నామని... ఈ కార్యక్రమ నికి కరోనా నిబంధనలను పాటిస్తూ ప్రజలు, అధికారులు హాజరు కావాలన్నారు ఎలాంటి పెండింగ్ లేకుండాఎప్పటికప్పుడు ప్రజావాణి దరఖాస్తు లను క్లియర్ చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు ఈనాటి గ్రీవెన్స్ కు 27 దరఖాస్తు లు వచ్చాయి ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ హరి సింగ్, డిపి దిఆరసంపత్ రావు, జడ్పీ సిఇఓ రాజారావు, వివిధ శాఖలకు సంబందించిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సిజనల్ వ్యాదుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

## 37వ డివిజన్ కార్పోరేటర్ బోగి సువర్ణ-సురేష్



వరంగల్, నేటిధాత్రి: తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదేశాల మేరకు ఈరోజు 37వ డివిజన్ తూర్పుకోట సంఘం బడిలో 37వ డివిజన్ అర్బన్ హెల్త్ సేంటర్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ(చక్కెర వ్యాధి) మరియు బిపి టెస్టులు నిర్వహించి అనంతరం మందులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గోన్న కార్పొరేటర్ బోగి సువర్ణ-సురేష్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో డా,దిలీప్ కుమార్ ,సిఓ మోహన్ ,ఏ ఎన్ యం రాణి మరియు టిఆర్ఎస్ నాయకులు , ఆశాలు , అంగన్ వాడీలు,అర్బన్ హేల్త్ సేంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# రేపటి ప్రజావాణి రద్దు

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

హనుమకొండ జిల్లా,నేటిధాత్రి: కలెక్టరేట్లో ప్రతి సోమవారం నాడు నిర్వహించే ప్రజావాణి (గ్రీవేన్స్ డే)కార్యక్రమాన్నీ రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆగష్టు16 వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం నకు ఎవరూ రాకూడదని ఆయన ఆ ప్రకటన లో వెల్లడించారు.

# ఆర్ట్స్ కళాశాలసెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

సుబేదారి,నేటిధాత్రి: హన్మకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో బీఏ బీకాం బీఎస్సీ చదువుతున్న విద్యార్థులకు4,6 వ సెమిస్టర్ పరీక్షలు సోమవారం ఉదయం ప్రారంభమైనాయి. ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నాలుగవ సెమిస్టర్ పరీక్షలు, మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు ఆరవ సెమిస్టర్ పరీక్షలు నిర్వహించపడుతాయని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య టీ. మనోహర్ తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణలో పూర్తిగా కరోనా వైరస్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రతి విద్యార్థికి మాస్కు, శానిటైజర్, తప్పని సరి చేస్తూ భౌతిక దూరం పాటించే విధంగా తగు చర్యలు చేపట్టినట్టు ప్రిన్సిపల్ పేర్కొన్నారు. విద్యార్థులు అర్థగంట ముందు కళాశాలకు చేరుకోవాలని ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత పరీక్షకు అనుమతిస్తున్నట్లు ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



ధర్మసాగర్, నేటిధాత్రి: సీఎం కేసీఆర్ హుజురాబాద్ సభకు అడ్డుపడకుండా ధర్మసాగర్ ఎమ్మార్పీఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చిలుక రవిందర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హుజురాబాద్ ఉప ఎన్నికలను దృష్టిలో పెట్టుకొనే దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టాడని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి నిజంగా దళితులపై ప్రేమ ఉంటే ఉప ఎన్నికలకు ముందే రాష్ట్రమంతా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొడ్డు భరత్, ఏరుట్ల సాంబరాజు, బొడ్డు శాంతి సాగర్, కొట్టే శివ, పుట్ట దేవరాజు, గంగారపు అరుణ్ కుమార్, ఆనంద్ మోహన్ లు ఉన్నారు.

# రేవంత్ యువసేన అధ్యక్షుడిగా గుర్రం దేవా



కాజీపేట, నేటిధాత్రి: కాజీపేట మండలం మడికొండ రేవంత్ యువసేన అధ్యక్షుడిగా గుర్రం దేవా ఎన్నికయ్యారు. మాజీ కార్పొరేటర్ రాజు యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ యువ కార్యకర్తల సమావేశంలో గుర్రం దేవాను రేవంత్ యువసేన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గుర్రం దేవా మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టడంతో టీఆర్ఎస్ పార్టీ పతనం ఆరంభమైందని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వం లో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మడికొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దువ్వ విజయ్, అమర్నాథ్, వేణు, చంటి, వినయ్, నవీన్, రాజు, రమేష్, సంపత్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మెట్టు రామలింగేశ్వరుడుకి ఘనంగా పూజ



కాజీపేట,నేటిధాత్రి: మడికొండలోని మెట్టుగుట్టపై కొలువుదీరిన శ్రీ రామలింగేశ్వర స్వామికి సోమవారం శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా అర్చకులు ఘనంగా అన్న పూజను నిర్వహించారు. అర్చకులు రాగిచేడు అభిలాష్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాలతో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, మహా అన్న పూజ ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారికి విశేష పూజలు, అర్చనలు నిర్వహించి భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో కీర్తి రవి ప్రసాద్, కల్పన, ధీరజ్, విధిష, శిరీష, ప్రవీణ్, రాధిక, ఆలయ చైర్మన్ రవీందర్, నల్ల హేమలత, రాజ్ కుమార్, నిగ్గుల రవి తదితరులు పాల్గొన్నారు.

# పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాన్ని విజయవంతం చేయండి

## జనగాం శ్రీనివాస్ గౌడ్, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్.



హసన్ పర్తి నేటిధాత్రి: మండల కేంద్రము ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణములో గౌడ సంక్షేమ సంఘం వరంగల్ అర్బన్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం హసన్ పర్తి గౌడ సొసైటీ అధ్యక్షులు వల్లల గణేష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆగస్టు 18 వ తేదీ రోజున హనుమకొండ హంటర్ రోడ్ లోని గౌడ హాస్టల్ భవనం నందు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యొక్క 371వ, జయంతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని వరంగల్ ఉమ్మడి జిల్లాలోని గౌడ కులస్తులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ బాస్కర్ , వరంగల్ పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్ , వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్ , వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి , వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొంటారని తెలిపారు. . ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు తాళ్ళపెల్లి రమేష్, వల్లల జగన్, దేశిని రమేష్, వల్లల యాదగిరి, వల్లాల గంగాధర్, ఏరుకొండ రమేష్, మడ్డి శ్రీనివాస్, బొనగాని శ్రీనివాస్, ఆరెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సోమిడి పాఠశాలలో గురువందన్ కార్యక్రమం



కాజీపేట,నేటిధాత్రి: వేదవ్యాస మహర్షి జన్మదినంను పురస్కరించుకొని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సోమిడిలో "గురు వందన్" కార్యక్రమాన్ని సోమవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం హనుమకొండ జిల్లా శాఖ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు దాత మహర్షి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వ్యాసభగవానుని జన్మదినం సందర్భంగా వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు చదువు తోపాటు, సంస్కృతి సాంప్రదా యాలు, నైతిక విలువలు నేర్పుతున్న ఉత్తమ గురువులను గుర్తించి సన్మానించడం జరుగుతుందన్నారు. సోమిడి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సందెల బాల వద్దిరాజు ను ఈ యేడు గుర్తించి ఘనంగా సన్మానించడం జరిగిందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నెహ్రూ, జిల్లా ప్రధానకార్యదర్శి తిరుపతి రెడ్డి, సంఘ బాధ్యులు నవీన్, పాఠశాల ఉపాధ్యాయులు నాగభూషణ్, అనిత పాఠశాల పూర్వ విద్యార్థులు కలవచర్ల రాజు, పాలడుగుల రాజేందర్, కాశబోయిన రమేష్, ఒజ్జ రాజు,కొక్కొండ రాము,రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా దేశంలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



కాజీపేట, నేటిధాత్రి: అమెరికా దేశంలోని బోస్టన్ నగరంలో 75వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాజీపేట మండలం రాంపూర్ గ్రామానికి చెందిన తక్కళ్లపల్లీ అరవింద్ రావు 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని అమెరికాలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోశ్రుతి రావు, అర్జున్ రావు, అమృత, పిన్నిట్టి మధు, ఎన్ఆర్ఐ ప్రవాస భారతీయులు పాల్గొన్నారు.

# ఘనంగా వాజ్ పేయి వర్ధంతి



హసన్‌పర్తి,నేటిధాత్రి: హసన్‌పర్తి 66వ డివిజన్ భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో వాజ్‌పేయి వర్ధంతి సంధర్భంగా చిత్రపటానికి భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డివిజన్ కార్పోరేటర్ గురుమూర్తి శివ కుమార్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్బంగా మాట్లాడుతూ వాజ్‌పేయి జీవన విదానం ఆయన సేవలు దేశ ప్రజలు మరవ లేనివని అజాత శత్రువుగా మన్ననలు పొందిన వ్యక్తి అటల్ జీ అని అన్నారు. ఈకార్యక్రమంలో భాజపా రాష్ట్ర నాయకుడు మారపల్లి రామచంద్రారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్,ప్రధాన కార్య దర్శి తంగెళ్లపల్లి రమేష్, మట్టేడ సుమన్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్యాంసుందర్,జిల్లా అధికార ప్రతినిధి కందుకూరి సాయిచంద్,కార్యదర్శి ఇమ్మడి కరుణాకర్, సీనియర్ నాయకులు తాళ్ళ రమేష్, ఆలేటి సత్యప్రకాశ్,దాది మధుసూదన్, నాయకులు బోడ సారంగపాణి,వినీత్,తిరుపతి రెడ్డి,సాయి రామ్,తరుణ్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణ



రాజన్న సిరిసిల్ల నేటిదా్త్రి: ఇల్లంత కుంట మండలంజంగం రెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామ సర్పంచ్ తూము కుంట శ్రీలత నరేందర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది నాంపల్లి బాల య్యకు 32500 ,నాంపల్లి రమ 30000, పారువల్లి బాలకృష్ణ 19500 రూపాయ లచె క్కులను అందజేయడం జరిగింది సర్పంచ్ మాట్లా డుతూ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఇప్పించడానికి సహకరించిన మానకొండూరు లిశాసనసభ్యులు రసమయి బాలకిషన్ .కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్లయ్య వార్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి ,నారాయణ, కో ఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రంగు కనకయ్య గ్రామస్తులు పాల్గొన్నారు

## నియోజకవర్గం ప్రజలకు కూడా దళిత బంధు అందించాలి



దుగ్గొండి,నేటిధాత్రి: కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత గిరిజన ఆత్మ గౌరవ దండోరా కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేత ఏఐసీసీ సభ్యులు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు దుగ్గొండి మండలంలోని తోగర్రాయి గ్రామంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రాళ్ల బాబు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిదిగా దళిత గిరిజన ఆత్మ గౌరవ సభ నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 7ఏండ్ల నుండి దళిత గిరిజనులను అన్ని రకాలుగా మోసం చేస్తోందని పేర్కొన్నారు దానికి ఉదాహరణ మొట్ట మొదటి ముఖ్యమంత్రి దళితుణ్ణి చేస్తానన్నా కేసీఆర్ దళితలను ముఖ్యమంత్రి చేయకుండా తానే పీఠమెక్కి దళితులను వంచించాడని, అదే విధంగా దళితులకు మూడు ఎకరాల భూమి, గిరిజనులకు 12శాతం రిజర్వేషన్ ,డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వకుండా మోసపూరితంగా తెలంగాణ ప్రజాల్ని హుజురాబాద్ ఉప ఎన్నికల నేపథ్యంగా చేసుకొని మరో సారి దళిత బంధు అనే పథకంతోని కేసీఆర్ ప్రజల్ని మోసం చేయడానికి వస్తున్నాడ ని ఆరోపించారు.నర్సంపేట నియోకవర్గస్థాయిలో ని దళితులకు వెంటనే దళిత బందును అమలు చేయాలని డిమాండ్ చేశా రు.ఈకా ర్యక్రమంలో సర్పంచులు ఓడిటి తిరుపతి రెడ్డి, హింగెళి రాజేశ్వరరావు , కుస సమతరాజు, బుర్రి సరితసాంబయ్య, చాపలబండ ఎంపిటిసి పిండి కుమారస్వామి, జిల్లా నాయకులు వలస రామ్మూర్తి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి ,సందీప్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మినేని భరత్ రెడ్డి, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మాదాసి సాంబయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు అజ్మీరా దాన్యనాయక్ ,సీనియర్ నాయకులు ఆవుల నర్సిరెడ్డి, హింగే రామారావు, చోడరాపు బాలయ్య ,పొన్నం జనార్దన్ వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పలు జీపీలను సందర్శించిన ఎంపీడీవో



నేటిధాత్రి: కాటారం మండలంలోని చింతకాని, ఇబ్రహీంపల్లి, అంకుశపూర్ గ్రామాల్లో ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు పర్యటించారు. మండలంలోని చింతకాని గ్రామం లోని ఎస్సీ వాడలో పర్యటించి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. అనం తరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి స్టాక్ రిజిష్టర్, హాజరు రిజిష్టర్ ను తనిఖీ చేసి రికార్డులు అన్ని సరిగా ఉండాలని, టీహెచ్ఆర్ ప్రతి ఒక్కరికీ ఇవ్వాలని ఆదేశించారు. చింతకాని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, యూపీఎస్ స్కూల్ సందర్శించి హాజరు రిజిష్టర్ ను తనిఖీ చేశారు. స్కూల్ లో ఎంత మంది పని చేస్తున్నారు. హాజరు అయిన అయిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. చింతకాని గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును సందర్శించి ప్రజలకు ఏలాంటి మందులు ఇస్తున్నారు, ఎలాంటి పరీక్షలు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇబ్రహీంపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి టీహెచ్ఆర్ సక్రమంగా ఇవ్వాలని, స్టాక్ రిజిష్టర్ ఏర్పాటు చేసి నిలువ వున్న సరకులు అందులో నమోదు చేయాలన్నారు. ప్రాథమిక స్కూల్ ను సందర్శించారు. అంకుశాపూర్ గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేసి, వాటిని అనుసరించి విధానమును జీపీ కార్యదర్శి తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీవో మల్లికార్జున్ రెడ్డి, సర్పంచ్ ఫిరోజ్ ఖాన్,ఉప సర్పంచ్ సంతోష్ జీపీ కార్యదర్శి నవ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కార్యాలయాన్ని అందుబాటులో ఉంచాలి



కేసముద్రం (మహబూబాబాద్), నేటిధాత్రి: కేసముద్రం మండల కేంద్రంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) ముఖ్య కార్యకర్తల సమావేశం బట్ట మేకల రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఎస్.కె మదర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేసముద్రం జిల్లాకే ఒక ప్రధాన వ్యాపార పారిశ్రామిక కేంద్రమైన మార్కెట్, పరిశ్రమలు లో ఉన్నటువంటి అనేకమంది హమాలి కూలి,రైస్ మిల్ వర్కర్స్, భవన నిర్మాణ కార్మికులు ఉన్నారన్నారు. వారు అవసరాల నిమిత్తం నిత్యం లేబర్ అధికారులను కలిసే పరిస్థితి ఉన్నందున తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇటువంటి పరిస్థితి గతంలో కేంద్రానికి అటాచ్ ఉన్నటువంటి లేబర్ ఆఫీసు తొర్రూర్ కేంద్రానికి మార్చడం వల్ల కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు పడుథున్నారన్నారు.లేబర్ కార్యాలయాన్ని కేంద్రానికి మార్చాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే ఈ నెలలో పది రోజులు కేసముద్రంలో లేబర్ అధికారులు సమయాన్ని కేటాయించాలని లేనట్లయితే జిల్లా కలెక్టరేట్ పరిధిలో ఆందోళనకు ధిగుథామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శివారు శ్రీధర్, బొమ్మగాని వెంకన్న, బట్ట మేకల రాజు, సీట్ల సంజీవ, సకినాల ఐలయ్య, బిచ్చ ఉప్పలయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## చలో హుజురాబాద్ దళితబందు సబ



ఖానాపూరం నేటిధాత్రి: ఖానాపూరం మండలం నుండి భారీగా తెరాస కార్యకర్తలు బయలుదేరారు,దళిత,సామాజిక వర్గాల అభివృద్ధి కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా హుజూరాబాద్ నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో చేపట్టిన దళితబందు పంపిణీ కార్యక్రమానికి ఖానాపురం మండలవ్యాప్తంగా ప్రత్యేక బస్సుల్లో జిల్లా ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్,ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,జడ్పీటీసీ బత్తిని స్వప్న-శ్రీనివాస్ గౌడ్,మండలపార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర్సయ్య,సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, సర్పంచులు బాషబోయిన ఐలయ్య,గుగులోతు సుమన్,లావుద్య రమేష్,బోడ బాలరాజు,భూస అశోక్,భూక్య వెంకన్న,రైతుబంధు కన్వీనర్ వెజెల్ల కిషన్ రావు,షేక్ మౌలానా,మర్రి రామస్వామి,మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్,గ్రామపార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్,పై%శీ%డ్ల యాదగిరి,నేలమర్రి నాగరాజు,సొసైటీ డైరెక్టర్ సొంటి లక్ష్మణ్,నాయకులు బోడ దేవా,జాటోతు బాలు, పసునూరి వెంకటేశ్వర్లు,జంగిలి బాబు,అహ్మద్,గొందినర్సయ్య,సోమారపు రాజశేఖర్,అల్లావుద్దీన్,తదితరులు కదిలి వెళ్లారు.

## నిరసన కార్యక్రమం చేసిన మండల బీజేపీ నాయకులు



రాజన్న సిరిసిల్ల నేటిదా్త్రి ఇల్లంతకుంట మండల ప్రజలకు మండల కేంద్రంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మిస్తానని జిల్లా మంత్రి కేటీర్ తేది 16-05-2018 రోజున ఇచ్చిన హామీ 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి హామీ 39 నెలలు గడుస్తున్నా హామీని నెరవేర్చకపోవడంతో ఇల్లంతకుంట బస్టాండ్ ఆవరణలో నిరసన కార్యక్రమం చేస్తూ బెంద్రం తిరుపతిరెడ్డి మండల బీజేపీ అధ్యక్షులు మాట్లాడతూ..జిల్లా మంత్రి కేటీర్ ఇచ్చిన హామీ నెరవేర్చమని 7(ఫిబ్రవరి) నెలల నుండి పలు నిరసన మోలుకొలుపు కార్యక్ర మాలు చేస్తుంటే జిల్లా పోలీస్ అధికా రులపై ఒత్తిడి చేసి అప్రజా స్వామి కంగా తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపినావు కదా డ్రామారావు నీవు అక్రమంగా ఎన్ని కేసులు పెట్టిన నీకు భయ పడేది లేదన్నారు, నీవు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చి,అబద్దాల మంత్రిగా వున్నా నీ పేరు ను తొలగిం చుకోవాలన్నారు, మా మండల ప్రజలకు మెరుగైనా ఉచిత వైద్యం అందించేందుకు నా చివరి శ్వాస వున్నంతవరకు పోరాడ్తానన్నారు ఈ కార్యక్రమం లో మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి బత్తిని స్వామి, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు బొల్లారం ప్రసన్న, జిల్లా ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు గజ్జల శ్రీనివాస్, పట్టణ బీజేపీ అధ్యక్షులు తిప్పారపు శ్రవణ్, మండల ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి వజ్జపెల్లి శ్రీకాంత్, దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్, ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు గాంగం అనిల్, బీజేపీ కార్యదర్శి సూదుల కిషన్, బీజేవైఎం అధికారప్రాతినిధి చల్లూరి భాను, పున్ని ప్రశాంత్, వేణు తదితరులు పాలుగోన్నారు

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



**నల్లబెల్లి-నేటి ధాత్రి:** హుజురాబాద్ లో జరిగే సీఎం బహిరంగ సభకు ఎమ్మార్పీఎస్, మాల మహానాడు ఉద్యమకారులు వెళ్తున్నారని సమాచారంతో ముందస్తుగా ఉద్యమకారులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించినట్లు ఎస్ ఐ బందారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు ఈ సంద ర్భంగా నాయకులు బట్టు సాంబ య్య, బోట్ల నరేష్,మాట్లాడుతూ అక్ర మ అరెస్టుల తో ఉద్యమాన్ని ఆపలేరు రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ హుజు రాబాద్ ఎన్నికలే లక్ష్యంగా చేసుకుని దళిత బంధు పథకాన్ని ముందుకు తీసుకు వచ్చి దళితుల సంఘాలలో అబ్రతభావాన్ని నెలకొల్పి దుశ్చర్య యానికి పాల్పడంతున్నా డు గత ఏడు సంవ త్సరాలుగా గుర్తుకురాని దళితులు హుజురాబాద్ ఉప ఎన్నిక కారణంగా గుర్తుకు వస్తున్నారు టిఆర్ఎస్ కు ఉప ఎన్నికలు రాగానే దళితులు గుర్తుకు వస్తారా..? ఇన్ని రోజులు గుర్తుకు రాని దళిత బంధు ఉప ఎన్నిక రాగానే హడావుడిగా గుర్తుకు వచ్చాయా తెలంగాణ రాష్ట్రం సిద్ధించే ముందు చేసిన వాగ్దానాలు మర్చిపోయారా...? తెలంగాణ రాష్ట్రం పడితే దళితుడిని ముఖ్యమంత్రి చేస్తాను అని చెప్పి ఆ తర్వాత తమరు గద్దెనెక్కిన తరుసం ఎవరు మర్చిపోలేదని దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తానని చెప్పి మాట తప్పిన తత్వం నీది కాదా.. ఇప్పటికైనా ఇలాంటి అసత్య ఆరోపణలు మానుకొని తెలంగాణ రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలో దళిత బంధు అమలు చేసి అప్పుడు నీ నిజాయితీ చాటాలని లేనిపక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో మరిన్ని ఉద్యమాలు చేపట్టి ఉదృతం చేస్తామని వారన్నారు.

## విప్రో సర్కిల్ వద్ద సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం



**శేరిలింగంపల్లి,నేటిధాత్రి:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ పై మల్కాజిగిరి టీఆర్ఎస్ శాసన సభ్యులు మైనంపల్లి హనుమంతు రావు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ ను శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని విప్రో సర్కిల్ వద్ద సోమవారం బిజెపి నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ హన్మంతరావు నీ స్థాయి మరచి విమర్శించడం అధికారాన్ని దుర్వినియోగ పరుస్తూ రౌడీయిజం చెలాయిస్తూ సామాన్య ప్రజలపై దాడులు, దౌర్జన్యాలు చేయడం సరికాదన్నారు. ప్రశ్నించే గొంతుకలపై కొంతమంది గుండాలు, అనుచరులతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండి స్తున్నా మని అన్నారు. బండి సంజయ్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని వెంటనే క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి కార్పొరేటర్ మీద జరిగిన దాడికి నైతిక బాధ్యత వహిస్తూ డిజిపి వెంటనే ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుపై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి మూల అనిల్ గౌడ్, రాష్ట్ర రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి రవీందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి చెట్టి మహేందర్ గౌడ్, గచ్చిబౌలి డివిజన్ వైస్ ప్రెసిడెంట్ ఆర్ వెంకటేష్, దయాకర్, తిరుపతి , గచ్చిబౌలి డివిజన్ ఐటీ సెల్ కన్వీనర్ రాఘవేంద్ర, శేరిలింగంపల్లి డివిజన్ బిజెపి కంటెస్టెడ్ కార్పొరేటర్ కంచర్ల ఎల్లేష్, సీనియర్ నాయకులు వసంత్ కుమార్ యాదవ్, శ్రీరాములు, ధనరాజ్ సింగ్, సుబ్రమణ్యం,హరీష్ శంకర్ యాదవ్,కిషన్ సింగ్,అనిల్,మన్నే రమేష్, రంగస్వామి, వేణు, శివ ప్రసాద్, శ్రీనివాస్, క్రాంతి, ప్రశాంత్, శ్రీనివాస్, రాజు,సతీష్, మధు, కృష్ణా, ప్రవీణ్, దినేష్, విజయ్,గుండప్పా,రాజు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బయోగ్యాస్ పవర్ ప్లాంట్ ను పునరుద్ధరించాలి



వరంగల్, నేటిధాత్రి: బయోగ్యాస్ పవర్ ప్లాంట్ ను పునరుద్ధరించుటకు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఆదేశించారు. సోమవారం బల్దియా చే బాల సముద్రం లో నిర్వహి ంపబ డుతు న్న బయోగ్యాస్ పవర్ ప్లాంట్స్ ను మేయర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఈ ప్లాంట్ ను వెంటనే పునరుద్ధరించి, సమర్థ వంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ప్రధాన కార్యాలయంలో కూరగాయల వ్యర్థాలు, ఆహార వ్యర్థాలు ను ఉపయోగించి పవర్(శక్తి)ఉత్పత్తి జరుగుతున్న క్రమంలో ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచేలా చర్యలు చేపట్టాలని సి.ఎం.హెచ్.ఓ.ను ఆదేశించారు. కక్కిరాలపల్లి లో కన్స్ట్రక్షన్ అండ్ దేమోలిషన్ (నిర్మాణాల వ్యర్థాల) రీసైకిల్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఎం. హెచ్.ఓ. డా.రాజారెడ్డి,ఈ.ఈ.లక్ష్మారెడ్డి,డి.ఈ.నరేందర్, ఏ.ఈ.రంజిత్,ఎస్.ఐ.శ్యామ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు

## సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల సమావేశం



కొడకండ్ల నేటిధాత్రి: కొడకండ్ల మండల కేంద్రంలో సోమవారం సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎలుమకంటి శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరములుగా సివిల్ సప్లయ్ కార్పొరేషన్ లో కొడకండ్ల హమాలీలు చాలి చాలని జీతాలతో పనిచేస్తున్నారని,ఇదివరకు ఉన్న షాపులను ప్రభుత్వం తీసివేసి ప్రస్తుతం కేవలము 19 షాపుల తోనే నడిపిస్తున్నదని,ఈ 19 షాప్ లతో వచ్చే జీతం హమాలీల కుటుంబాలకు చాలక వారి పరిస్థితి దుర్భరంగా గడుస్తున్నదని వాటిని 50 షాపులకు పెంచాలని, కరోన కష్టకాలములో కరోనాకు ఎదురు నిలబడిడీలర్షాపులకుబియ్యం ఎగు మతి,దిగుమతులు చేసిన చరిత్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ హమాలీలదని,అదేవిధంగా భవన కార్మికుల కు,మార్కెట్లో చేసే కార్మికులకు ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ఏవిధంగా అమలులో వుందో సివిల్ సప్లయ్ హమాలీలకు కూడా వర్తింపజేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి గోదాములు బందు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ అధ్యక్షుడు ఎల్లముల వెంకన్న,యూనియన్ సభ్యులు రాపోలువెంకన్న,కొమురయ్య, లక్ష్మయ్య,వెంకన్న,సమ్మయ్య,ప్రతాప్,రవి,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అల్లీపూర్ వాసికి ఆత్మీయ కళా పురస్కారం



రాయికల్ నేటిధాత్రి: రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన బోదనపు నటరాజ్ కు ఆత్మీయ కళా పురస్కారాన్ని ప్రజా యుద్ధ నౌక గద్దర్ సోమవారం అందజేశారు. కథలాపూర్ మండలం భూషణ్ రావుపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సామాజిక దూందాం కన్వీనర్ మారంపెల్లి రవీందర్ తన తల్లి మారంపెల్లి లక్ష్మి స్మారకార్థం నిర్వహించిన మా తుఝే సలాం కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందజేశారు. కళారంగంలో చేసిన విశిష్ట సేవలను గుర్తించి కళ రంగానికి చెందిన బోదనపు నటరాజ్ కు ఆత్మీయ కళా పురస్కా రాన్ని గద్దర్ అందజేశారు.ఈ పురస్కారాన్ని అందుకున్న కళాకారుడు నటరాజ్ ను పలువురు అభినందించారు.

## 18 వ తేదీన మండల సర్వసభ్య సమావేశం




కొడకండ్ల:(జనగామ) నేటిధాత్రి: ఈనెల 18న ఉదయం 11గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి జ్యోతి రవింద్రనాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేయనున్నట్లు ఎంపిడిఓ డాక్టర్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు పాల్గొంటారని ఆయన తెలిపారు.ఎంపిటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు సంబంధించిన వివరాలతో సభకు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

## సర్పంచ్ జన్మదిన వేడుకలు



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట సర్పంచ్ కందగట్ల రవి జన్మదిన వేడుకలు గ్రామ పంచాయతీ సిబ్బంది నాయకులు ఘనంగా నిర్వహించారు. శాయంపేట గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ సిబ్బంది బాసాని రమేష్, మహిళా సిబ్బంది, కో ఆప్షన్ సభ్యులు ఎండి సాదిక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చింతల భాస్కర్, నరేష్, శ్రీధర్,రాజేందర్ శంకరాచారి శాయంపేట సర్పంచ్ కందగట్ల రవితో కేక్ కట్ చేపించి సంబరాలు ఘనంగా నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## హుజురాబాద్ బయలుదేరిన తెరాస నాయకులు



**శేరిలింగంపల్లి,నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్రంలోని దళితుల కోసం ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి దళిత సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో బయల్దేరి వెళ్లారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ హుజూరాబాద్ లో సోమవారం ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ, ఆయా డివిజన్ల కార్పొరేటర్ల ఆధ్వర్యంలో నియోజకవర్గం పరిధిలోని దళిత సంఘాల నాయకులతో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తరలి వెళ్లారు.

## దళిత బంధుకు తరలిన మండల టి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు



కొడకండ్ల: (జనగామ) నేటిధాత్రి, హుజూరాబాద్ లో జరగనున్న సీఎం కేసీఆర్ దళిత బంధు మహాసభకు తరలివెళ్తున్న మండల టి.ఆర్.ఎస్ శ్రేణులను మండల కేంద్రంలో జెండా ఊపి ర్యాలీని ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర ప్రధానకార్యదర్శి, దళిత రత్న అందే యాకయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధగ్రామాల సర్పంచ్లు, మాజీ జడ్పీటిసి ప్రేమకుమార్,ఎంపీటీసీలు, ఉపసర్పంచ్ లు, పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, వార్డు మెంబర్లు, మరియు, టీ.ఆర్.ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పోస్టుల భర్తీలో అధికారుల ఇష్టారాజ్యం

గ్రామస్తులు అభ్యంతరం తెలిపిన మంచిర్యాల జిల్లా మహిళకు అర్హతగా ప్రకటించిన అధికారులు.

- పోస్టుల భర్తీలో అధికారులు బడా లీడర్ల హస్తం.
- బడా లీడర్ల కనుసైగ లో భర్తీల ప్రక్రియని నేటిధాత్రి ముందే చెప్పింది.
- పోస్టుల భర్తీలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోకపోవడమే కారణం. మండల ప్రజలు.
- అర్హులైన వారికి కావాలని అనర్హులుగా ప్రకటిస్తున్నారు,
- మహదేవ్పూర్ అంగన్వాడీ పోస్టుల భర్తీలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలి.మండల ప్రజలు.




నేటిధాత్రి జిల్లాల అనుబంధం 21-07-2021
అంగన్వాడీ పోస్టుల భర్తీ ప్రక్రియలా..?

**మహాదేవపూర్-నేటిధాత్రి:** అంగన్వాడీ పోస్టుల భర్తీలో అధికారులు నాయకులతో కుమ్మక్కై పోస్టుల భర్తీ లను తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ గ్రామస్తులు కానప్పటికీ ఏకంగా అంతర్జిల్లా కు సంబంధించిన మహిళలు గ్రామస్తులు అభ్యంతరం తెలిపిన అప్పటికీ అంగన్వాడీ టీచర్ గా అర్హత పొందినట్లు నమోదు చేయడం మండలంలో చర్చనీయంగా మారింది. భూపాలపల్లి జిల్లా మహదేవ్పూర్ మండలంలో 26 గ్రామపంచాయతీలకు గాను 17 అంగన్వాడి టీచర్ల అలాగే సహాయకుల పోస్టులను భర్తీ కొరకు గత నెల రెండవ తేదీన నోటిఫికేషన్ను విడుదల చేయడం జరిగింది. నోటిఫికేషన్ విడుదల అనంతరం 17 పోస్టులకు 163 మంది దరఖాస్తులు ఆన్ లైన్ ద్వారా పొందుపరచడం జరిగింది. భర్తీ ప్రక్రియలో ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న మహిళా దరఖాస్తుదారుల వివరాలను అభ్యంతరం వ్యక్తం చేయుటకు మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో అభ్యర్థుల పేర్లను కూడా నోటీస్ బోర్డ్ లో తెలపడం జరిగింది. నోటీస్ బోర్డ్ లో ఉన్న దరఖాస్తుదారుల పేర్లపై అభ్యంతరం వ్యక్తం అధికారులు మాత్రం వారిని అర్హులుగా గుర్తించు అర్హుల లిస్టు లో వాళ్ళ పేర్లను నమోదు చేయడం తో అధికారుల పై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## నోటిఫికేషన్‌కి విరుద్ధంగా,అంతర్ జిల్లా మహిళ అర్హురాలు గా జాబితాలో చేర్చిన అధికారం:

అంగన్వాడి టీచర్ భారతీయుల నోటిఫికేషన్ నిబంధనల ప్రకారం దరఖాస్తుదారు తప్పనిసరిగా ఆ యొక్క గ్రామానికి చెందిన వారై ఉండవలెను అన్న నిబంధనలను అధికారులు తుంగలో తొక్కి గ్రామానికి మండలానికి అలాగే జిల్లా కు సంబంధం లేకుండా బతుకుదెరువు నిమిత్తం వచ్చిన మహిళకు అంగన్వాడి టీచర్ పోస్టు కు అర్హురాలు గా ప్రకటించిన సంఘటన వెలుగులోకి వచ్చింది. మండలంలోని బెట్ పెల్లి గ్రామపంచాయతీలో అంగన్వాడీ టీచర్ కొరకు గత నెల 2న జారీ చేసిన భర్తీ నోటిఫికేషన్ లో మండలంలోని మెట్పల్లి గ్రామానికి టీచర్ పోస్టులు భర్తీ కొరకు బి సి బి కులానికి సంబంధించిన కెటగిరిని కేటాయించడం జరిగింది. బి సి బి కు సంబంధించిన 18 మహిళలు దరఖాస్తు చేసుకున్నప్పటికీ 10 దరఖాస్తుదారులను అనర్హులుగా మరో ఏడుగురు హాజరు కాకపోవడం జరిగింది. 18 మంది లో 17 దరఖాస్తుదారులు అనర్హులుగా ప్రకటిస్తూ కోరు కొప్పుల దీపిక అనే మహిళను అర్హురాలు గా జాబితాలో చేర్చడం జరిగింది. మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గానికి చెందిన సందీప్ గ్రామీణ వైద్యునిగా వృత్తిరీత్యా మెట్పల్లి గ్రామానికి గత రెండు సంవత్సరాల క్రితం వచ్చి జీవన ఉపాధి కొరకు ఆర్ఎంపీ వైద్యుడిగా కొనసాగడం జరుగుతుంది. దాన్ని లోకల్గా పరిగణనలోకి తీసుకోవాల్సిన దరఖాస్తును అర్హులుగా ప్రకటించడంపై గ్రామస్తులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు.

## గ్రామస్తులు అభ్యంతరం చేసిన ససేమిరా అన్న అధికారులు ఎందుకు:



గ్రామంలో నివసించే ప్రజలు తమ పిల్లల ప్రాథమిక విద్య భవిష్యత్తులు అలాగే గ్రామానికి సంబంధించిన పలు ప్రభుత్వ కార్యకలాపాల సమాచారం గ్రామంలోని మహిళా గర్భిణీల కు గ్రామస్తులు రాలే ఎంతో సహాయం గా ఉంటుందని గ్రామం కానీ వారు పక్క జిల్లాకు సంబంధించిన వ్యక్తి బతుకుదెరువు నిమిత్తం తమ గ్రామంలో నివసిస్తున్నారని వారికి అంగన్ వాడి పోస్టు ఇవ్వద్దని గ్రామస్తులు ప్రాజెక్ట్ అధికారి కి దరఖాస్తు చేసుకోవడం జరిగింది. గత నెల 24వ తేదీన మెట్పల్లి గ్రామానికి సంబంధించిన గ్రామస్తులు అంగన్ వాడి పోస్టు కొరకు కోరు కొప్పుల దీపిక భర్త సందీప్ గ్రామీణ వైద్యునిగా మంచిర్యాల జిల్లా సుమన్ పల్లి గ్రామం నుండి గత రెండు సంవత్సర క్రితం గ్రామానికి వచ్చి ఒక కిరాయి ఇల్లు తీసుకొని ప్రథమ చికిత్స అందిస్తూ ఉన్నాడని అతని భార్య దీపిక అంగన్వాడీ పోస్టులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని వారికి నాన్ లోకల్ గా పరిగణంలోకి తీసుకుని అంగన్వాడీ టీచర్ పోస్టులు అనర్హులుగా గుర్తించి రిజెక్ట్ చేయగలరని పది మంది గ్రామస్తులు మహదేవ్పూర్ సి డి పి ఓ ప్రాజెక్ట్ అధికారి కి దరఖాస్తు చేయడం జరిగింది. కానీ గ్రామస్తులు దరఖాస్తు చేసినప్పటికీ అధికారులు వారి పత్రాలను ఇలా పరిశీలించారు రెండు సంవత్సరాలుగా గ్రామంలో ఉన్న వారికి అంగన్వాడి టీచర్ పోస్టులు అర్హులుగా ఎలా గుర్తించారు అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఇతర జిల్లాల వారికి అంగన్వాడీ టీచర్ గా ఏమి వద్దు, గ్రామానికి అన్యాయవద్దు, డోంట్ కేర్ అనధికారులు:

తమ గ్రామానికి అన్యాయం చేయకూడదని గ్రామానికి సంబంధించిన వారిని అంగన్వాడి టీచర్ పోస్టు కొరకు భర్తీ చేయాలని గ్రామస్తులు అధికారులకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధికారులు మాత్రం ఇతర జిల్లాల నుండి బతుకుదెరువు నిమిత్తం వచ్చిన మహిళను అర్హురాలు గా గుర్తించడం వెనుక కారణం ఏమిటో ఇప్పటివరకు గ్రామానికి మండల ప్రజలకు అర్థం కావడం లేదు. మండలానికి సంబంధించిన ప్రజలు మాత్రం అంగన్వాడి నియామకంలో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోకపోవడమే అధికారులు భర్తీ ప్రక్రియలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ గ్రామం కారి వారిని టీచర్ పోస్టుకు అర్హురాలు గా గుర్తించడం జరిగిందని మండల మంతా చర్చించడం జరుగుతుంది. మండలంలో అంగన్వాడి భక్తుల విషయంలో అధికారులు మరియు బడా లీడర్లు సహాయ సహకారాలతో నే అంగన్వాడి టీచర్ల భర్తీ ల విషయంలో స్థానికులకు అలాగే అర్హులైన అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## నేటిధాత్రి వార్తలు అక్షరసత్యాలు భర్తీ ప్రక్రియలో బడా లీడర్ల కనుసైగ లో అంగన్వాడీ పోస్టులు ముందే పసిగట్టిన నేటిదాత్రి మెట్పల్లే సాక్ష్యం:

నేటిదాత్రి అక్షర సత్యాలు గా మరోసారి వెలుగులోకి వచ్చాయి అంగన్వాడి భర్తీ ల నోటిఫికేషన్ వెలువడిన అనంతరం గ్రామంలో ఒకవైపు కోవిడ్ ప్రభావం వలన కష్టాల్లో ఉన్న ప్రజలకు అంగన్ వాడి నోటిఫికేషన్ గెలవడం గ్రామీణ మహిళల్లో కాస్త సంతోషాన్ని నింపింది వారి అర్హతను బట్టి నిస్ పక్షంగా తమకు అంగన్వాడీ టీచర్ ఉద్యోగం వస్తుందన్న ఆశతో ఉన్న ఆ గ్రామీణ మహిళలకు ముందుగా బడా లీడర్లకు కలిస్తేనే తమకు ఉద్యోగం వస్తుందన్న విషయం తెలియగానే వస్తే రానీ పోతే పోనీ అన్న విషయంలో గ్రామీణ మహిళలు తమ దరఖాస్తులను పొందుపరచడం జరిగినప్పటికీ దరఖాస్తు పరిశీలనలోనే వారికి చేదు అనుభవం మొదలైంది అప్పటికే బడా లీడర్లు తమకు సంబంధించిన వ్యక్తులకు లక్షల రూపాయలు వెచ్చించి అంగన్వాడి పోస్టులను పలు కేంద్రాల్లో పేర్లను కూడా ఖరారు చేసినట్టు సమాచారం వచ్చింది అదే క్రమంలో పలు గాయకులు మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కేంద్రానికి చక్కర్లు కొట్టడం పెద్ద మొత్తాన్ని డబ్బుల ను డిమాండ్ చేస్తూ పోస్టులకు కేటాయించే ఈ క్రమంలో బడా నాయకులు పడి ఉన్నారని నేటి ధాత్రి బడా లీడర్ల కనుసైగలతో అంగన్వాడీ పోస్టుల భర్తీ ప్రక్రియ అన్న కథనాన్ని ప్రచురించడం జరిగింది. ఈరోజు నేటిదాత్రి రాసిన ఆ కథనం అక్షర సత్యం గా రూపుదాల్చి మండలంలో సంచలనంగా మారి ఉన్న మెట్పల్లి అంతర్జిల్లా కు చెందిన మహిళ ను గ్రామస్తులు నాన్ లోకల్ గా తిరస్కరించాలని తెలియపరచి నప్పటికీ అర్హురాలు గా అధికారులు ప్రకటించడం వెనుక ఉన్న కారణాలు ఎన్నో అనుమానాలు అధికారులు బడా లీడర్లు కుమ్మక్కై నాన్ లోకల్ అర్హురాలు గా ప్రకటించారు అని మండల మంతా చర్చించు కుంటున్నారు.

## మహదేవ్పూర్ అంగన్వాడీ భర్తీ ల విషయంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి మెట్పల్లి అంతర్జిల్లా మహిళకు అర్హురాలు గా ప్రకటించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

మండలంలో అంగన్వాడీ పోస్టుల భర్తీ ప్రక్రియ లో అధికారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఇతర జిల్లాకు చెందిన మహిళ గ్రామస్తులు నాన్ లోకల్ గా పరిగణలోకి తీసుకొని ఆమె దరఖాస్తును వెంటనే రద్దు చేయాలని అధికారికి దరఖాస్తు ద్వారా కోరినప్పటికీ గ్రామస్తుల విన్నపాన్ని పట్టించుకోకుండా ఒక ఇతర జిల్లాకు చెందిన మహిళ తన భర్తతో కలిసి 2 సంవత్సరాల క్రితం గ్రామానికి వచ్చి జీవనం కొనసాగిస్తున్నా ఆ మహిళ కు అంగన్ వాడి పోస్టు కొరకు అర్హురాలు గా ప్రకటించిన అధికారులపై జిల్లా కలెక్టర్ చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అలాగే మండలంలో ఇప్పటివరకు కు అధికారులు పరిశీలించిన దరఖాస్తులను మరోసారి జిల్లా అధికారుల ద్వారా గ్రామానికి వెళ్లి గ్రామస్తుల సమక్షంలో అభ్యర్థుల జాబితాలను ప్రకటించి గ్రామానికి చెందిన అర్హత కలిగిన మహిళల ను జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య ప్రత్యేక చొరవ చూపెడుతూ అంగన్వాడీ భర్తీ ల విషయంలో గ్రామానికి చెందిన మహిళలకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు అలాగే అంగన్వాడి పోస్టులకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు జిల్లా కలెక్టర్‌ను వేడుకుంటున్నారు

## ఇంకా భర్తీ ప్రక్రియ పూర్తి కాలేదు మెట్పల్లి అభ్యర్థి విషయం నా దృష్టికి వచ్చింది అభ్యర్థి దరఖాస్తు పరిశీలిస్తాం

అంతర్జిల్లా మహిళకు గ్రామస్తులు దాన్ని లోకల్గా పరిగణంలోకి తీసుకుని అంగన్వాడీ పోస్టు భర్తీ ప్రక్రియ నుండి దరఖాస్తులు తొలగించాలని గ్రామస్తులు చెప్పినప్పటికీ మహిళా పేరు ను అర్హుల జాబితాలో చేర్చడం అంగన్వాడీ పోస్టుల భర్తీ ల విషయంలో పెద్ద మొత్తాన్ని అవకతవకలు జరుగుతున్నాయని సమాచారం మేరకు జిల్లా ఇన్చార్జి డి డబ్ల్యు ఓ, సామెల్ ను నేటి ధాత్రి వివరణ కోరగా మెట్పల్లి అభివృద్ధికి సంబంధించిన విషయం నా దృష్టికి వచ్చిందని ఆమె పత్రాల పరిశీలన లో స్థానిక తాసిల్దార్ ద్వారా గ్రామస్తులు అనే అన్న ధ్రువీకరణ పత్రాన్ని దరఖాస్తులో పొందుపరచడం జరిగిందని అన్నారు. మెట్పల్లి అభ్యర్థి దరఖాస్తు ను మరోసారి పరిశీలించడం జరుగుతుందని ఇప్పటివరకు పోస్ట్ సంబంధించిన పోస్ట్ లకు సంబంధించిన ప్రక్రియ పూర్తి కాలేదని కేవలం ఆన్లైన్ లో వివరాలు పొందుపరిచారు క్రమంలో ఉన్నారని తెలుపుతూ అర్హుల జాబితాలో వచ్చినప్పటికీ భర్తీ ప్రక్రియ పూర్తిగా కాలేదు అని అర్హులను తిరిగి గ్రామంలో విచారణ మరిన్ని పత్రాల పరిశీలన అనంతరం ప్రాజెక్టు అధికారి పరిమాణంలో భారతీయ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

# ఉత్తమ అవార్డు గ్రహీతలను సన్మానించారు అంబేద్కర్ యువజన సంఘం

- మండల ఉత్తమ జిల్లాస్థాయి అవార్డు గ్రహీత కుసుమ సత్యనారాయణ
- జిల్లాఅంగవాడి అవార్డుగ్రహీత ఐత కృష్ణవేణి



**రాయపర్తి నేటిధాత్రి:** మండల కేంద్రం లో మండల రెవెన్యూ తహశీల్దార్ గా బాధ్యతలు నిర్వంహిస్తున్న మండల తహశీల్దార్ కుసం సత్యనారాయణ ను అంగన్ వాడి కార్యకర్త ఐత కృష్ణ వేణిని ,సోమారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వి ఆర్ ఏ ల సంఘం ఆధ్వర్యంలో జ్ఞాపకాలను ఇచ్చి చాలవాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ దాత ఐత యాకయ్య,అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత ఐత మల్లేష్,అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఐత సంపత్ ,ఉపాధ్యక్షుడు ఐత యాకుబ్,ప్రధాన కార్యదర్శి ఐత మల్లేష్, స్వేరో ప్రధాన కార్యదర్శి జేరుపోతుల కృష్ణ, అంబేద్కర్ వాదులు ఐత సాంబయ్య, ఐత శ్రీను,ఐత జంపి, నల్ల మహేందర్,చిల్లుముల వెంకన్న,ఆరోగ్యం, విర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య మరియు మధుమేహ నిర్ధారణ శిబిరం



**సుబేదారి (వరంగల్ అర్బన్) నేటిధాత్రి:** గ్రేటర్ 6వ డివిజన్ హన్మకొండ , లస్కర్ బజార్ ఈద్గాలోని సిటిజన్ ఫంక్షన్ హాల్ లో ఉచిత వైద్య మరియు మధుమేహ శిబిరం నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్ ప్రారంభించారని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కె.సుభాస్ తెలిపారు. లయన్ నాగేశ్వరరావు స్మారకార్థం ఏర్పాటుచేసిన సమావేశంలో వినయ భాస్కర్ మాట్లాడుతూ నాగేశ్వరరావు ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని హటాత్తుగా స్వర్గస్తులయ్యారని విచారం వ్యక్తం చేశారు. లయన్స్ క్లబ్ చేసే సేవలు మరువలేనివి అని అన్నారు. వైద్య శిబిరంలో 250 మందిని పరీక్షించి చికిత్స చేయడం జరిగిందని ,123 మందిని మధుమేహ నిర్ధారణ పరీక్షలు చేసి వ్యాధిగ్రస్తులను ఆస్పత్రులకు వెళ్లి పరీక్షించుకొని మందులు వాడాలని క్లబ్ కార్యదర్శి నిర్మల తెలిపారు. ఉచిత మధుమేహ నిర్ధారణ టెస్టును ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ కు చేశామని అని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంతాల్లో దశల వారీగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.



# కొండా నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**సుబేదారి (వరంగల్ అర్బన్ )నేటిధాత్రి:** 51 వ డివిజన్ లోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో కొండ నాగరాజు ఆధ్వర్యంలో లో 75 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి .కార్యక్రమంలో జిల్లా నాయకులు సతీష్ రెడ్డి, బుచ్చి రెడ్డి , అఫ్జల్, అక్బర్ ,మధు, అనిల్, శివ, నరసయ్య, సాయి రెడ్డి మరియు కాలనీ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.మ



నేటిధాత్రి

# విద్యార్థి ఉద్యమకారుల ముందస్తు అరెస్టులు

## కేసిఆర్ నిర్బంధ పాలనకు నిదర్శనం : కేయూజాక్




**డెస్క్,నేటిధాత్రి:** కె.సి.ఆర్ మంత్రులు ఏ జిల్లాలో పర్యటన చేసిన ముందస్తు అరెస్టులు చేయడం కె.సి.ఆర్ పాలనకు నిదర్శనం నాడు తెలంగాణ కోసం 1200మంది విద్యార్థుల బలిదానాలతో తెలంగాణ ఏర్పడ్డ అప్పుడు కూడా ఇంత నిర్బంధాలు అక్రమ అరెస్టులు లేవు తెలంగాణ రాష్ట్రం సాధించిన ఈ ఏడున్నర సంవత్సరాలలో విద్యార్థి నిరుద్యోగుల ఉద్యోగ నోటిఫికేషన్లు లేక ఆత్మబలిదానాలు చేసుకుంటే కచర కె.సి.ఆర్ స్పందించకుండా నిరుద్యోగ భృతి ఇవ్వకుండా ఓట్ల సీట్ల రాజకీయం చేస్తున్న కె.సి.ఆర్ మంత్రులు విద్యార్థి నాయకుల పైన ఎన్ని నిర్బంధాలు అక్రమ కేసులు పెట్టిన అడుగడుగునా విద్యార్థి నిరుద్యోగుల పౌరుషం ఏంటో చూపిస్తున్నాం.మొన్నటి మొన్న వరంగల్ జిల్లా పర్యటనలో కె.సి.ఆర్ వందలమంది పోలీస్ బలగాలను పెట్టి ప్రజా రవాణా అంతరాయం చేసిన వందల మంది పోలీస్ పహహరలో కె.సి.ఆర్ కి విద్యార్థి నిరుద్యోగుల సత్తా ఏంటో చూపించాం.హుజురాబాద్ లో కూడా విద్యార్థి నిరుద్యోగుల సమస్యలపై కె.సి.ఆర్ని నిలదిస్తారు అని ఉదేశ్యం తో అరెస్టులు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు .ఇప్పటికైనా కె.సి.ఆర్ మరియు కె.టి.ఆర్ రాష్ట్ర మంత్రులు మేకవెన్నె పులి ప్రదర్శనలు మానుకోని ఉద్యోగ నోటిఫికేషన్ నిరుద్యోగ భృతి ప్రకటన చేయకపోతేహుజురాబాద్ లో విద్యార్థి నిరుద్యోగుల ను ఏకం చేసి కె.సి.ఆర్ ప్రభుత్వానికి పాడే కడుతామని హెచ్చరించారు.అరెస్ట్ అయిన జాక్ నేతలుఇట్టబోయిన తిరుపతి యాదవ్కె.యూ జాక్ ఛైర్మన్ వినోద్ లోక్ నాయక్ కె.యూ జాక్ ప్రెసిడెంట్ మేడ రంజిత్ కుమార్ టి.ఎస్ జాక్ స్టేట్ కో.ఆర్డినెటర్ మంద భాస్కర్ (ఎం.ఎస్.ఎఫ్) కె.యూ అధ్యక్షులు ఎం.డి పాషా జాక్ అధికార ప్రతినిధి వడ్డేపల్లి మధు (ఎం.ఎస్.ఎఫ్)కె.యూ ఇంచార్జి బొట్ల మనోహర్ బి.ఎస్.ఎఫ్ అధ్యకులు జాక్ అధికార ప్రతినిధి కల్లూరి పవన్బి.సి విద్యార్థి సంగం అధ్యకులు జాక్ నేతలు కొండపాక రాకేష్ .పన్నాల మహేష్ లిసంతోష్ .కుమార్ తదితరులు ఉన్నారు.

# దళిత గర్జన విజవంతం చేదాం



**వరంగల్ ,నేటిధాత్రి:** 1వ డివిజన్ నుండి ఇందిరా నగర్లో జరిగే దళిత గర్జన కేసీఆర్ బహిరంగసభకి ముచ్చెర్ల, పలి వేల్పుల, గ్రామాల నుండి వెళ్తున్న బస్సు లకు జెండా ఊపుతున్న డివిజన్ టీఆర్ ఎస్ అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, దేవరకొండ శంకర్, మట్టెడ పౌల్, చిర్ర వీరస్వామి, పులెంట్ల శ్రీదర్, తోట నాగరాజు, పెద్ద బోయిన నాగరాజు యాదవ్,అంకూస్ బాబు, భూపాల్, లోకేష్, చిర్ర రాజేష్, చిర్ర రాజేందర్, చిర్ర సుమన్,మట్టెడ అనిల్, దేవరకొండ సదానందం, కిరణ్, శ్రీనివాస్, రమేష్, రాజా కొమురయ్య, మట్టెడ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# చలో రావిర్యాల



**డెస్క్,నేటిధాత్రి:** హైద్రాబాద్ నగర పోలీ మేరల్లో గల రావిర్యాల దగ్గర జరిగే దళిత గిరిజన దండోర కార్యక్రమానికి విజయ వంతం చేయా ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సాదిక్ ఒక ప్రకటనలో పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఈ నెల 18 న బుధవారం నాడు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యర్యం లో జరిగే దళిత దండోర కార్యక్రమం హైద్రాబాద్ పోలి మేరల్లో రావిర్యాల దగ్గర జరుగుతుంద ని పేర్కొన్నారు.ఈ దండోరా కార్యక్రమంలో హరిజన గిరిజన సమస్యల పై చర్చించి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి పై ఏఐసీసీ మరియు రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొంటారని సాదిక్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని సాదిక్ కోరారు.సమావేశంలో ముఖ్య అతిథిగా పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాల్గొంటారని సాదిక్ తెలిపారు.

# కాంగ్రెస్కు దగ్గరవుతున్న మైనారిటీ వర్గాలు

- కాంగ్రెస్ కు ఒకప్పుడు మైనారిటీలు పేటెంట్లు..
- తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక టీ ఆర్ ఎస్ వైపు మైనారిటీలు..
- అధికార టీ ఆర్ ఎస్ పార్టీ మైనారిటీ లకు చేసింది శూన్యం.
- ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్కు దగ్గరవుతున్న మైనారిటీ వర్గాలు.
- మైనారిటీ గర్జన తో తేట తెల్లమైంది.
- టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సాదిక్ విశ్లేషణ



**డెస్క్,నేటిధాత్రి:** కాంగ్రెస్ పార్టీ కు ఒకప్పుడు మైనారిటీ వర్గాలు కంచు కోట లాంటి వారని రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడిన తరువాత గుంపు గుత్తగా అధికార టీ ఆర్ ఎస్ వైపు వెళ్లారని ప్రస్తుతం మైనారిటీ వర్గాలు ఘర్ వాపసి తో కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నార ని పేర్కొంటు మైనారిటీ గర్జన వల్ల బుజువైనదని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనారిటీ. విభాగం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సాదిక్ ఒక ప్రకటనలో విశ్లేషించారు. ఈ నేపథ్యంలో శనివారంనాడు హైద్రాబాద్ ధర్నా చౌక్ ఇందిరా పార్కు దగ్గర నిర్వహించిన మైనారిటీ గర్జనతో వేలాదిగా తరలివచ్చిన మైనారిటీ వర్గాల ఉత్సహాన్ని చూస్తుంటే రాష్ట్రంలో మైనారిటీ వర్గాలు కాంగ్రెస్ వైపు వస్తున్నారని ఇది ఘర్ వాపసి కి నిదర్శనమని తేల్చిచెప్పారు. దరిమిల వేలాదిగా మైనారిటీల గర్జనకు ఉత్తర తెలంగాణ జిల్లాలనుంచి భారీ మొత్తంలో మైనారిటీ వర్గాలు తలరివచ్చారని పేర్కొంటు అలాగే నగరానికి చెందిన మైనారిటీ లు కూడ అధిక సంఖ్యలో హాజరయ్యార ని పేర్కొన్నారు. అలాగే నగరానికి సమీప జిల్లాల నుండి కూడ ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు. వెరసి మైనారిటీ ల గర్జన లో పాల్గొన్న టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సాదిక్ గర్జనలో పాల్గొన్న మైనారిటీ ల మనోభావల ను విశ్లేషించి గుర్తించగా మైనారిటీ లలో ఒక రకంగా నూతన తేజస్సు కనవచ్చింద ని పేర్కొన్నారు. అధికార పార్టీ మైనారిటీ లకు ఇచ్చిన హామీల్లో ప్రధానంగా 12 శాతం రిజర్వేషన్లు. వక్ఫ్ బోర్డ్ ను జ్యుడిషియల్ పవర్ ఇవ్వడం.స్కాలర్షిప్ లు అందించడం.ఉర్దూ మధ్యమాన్ని ప్రోత్సహించడం. మైనారిటీ లకు లోన్స్ ఇవ్వడం.మైనారిటీ లకు చెందిన నిధులను సత్వరం ఖర్చు చేయడం. ప్రభుత్వ పరంగా ఉద్యోగ లను భర్తీ చేయడం తదితర సమస్యల పై మైనారిటీ గర్జనలో ప్రధానాంశాలుగా పేర్కొనగా రాష్ట్ర స్థాయి నాయకులు తమ ప్రసంగాల్లో కులకశంగా వివరిస్తూ అధికార పార్టీ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపార ని పేర్కొన్నారు. ముఖ్య అతిధి వచ్చిన టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో మైనారిటీ లకు అధికార పార్టీ ఇచ్చిన వాగ్దానాలను మరచిన నేపథ్యంలో ఎత్తి చూపుతూ సమస్యల సాధనలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ ల పట్ల చిత్త శుద్దితో ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేసారని సాదిక్ పేర్కొన్నారు.ఏది ఏమైనా మైనారిటీ గర్జన అధికార పార్టీలో ప్రకంపనలు తెరలేపారని మైనారిటీ లలో ఒక రకమైన చైతన్యం వచ్చిందని పేర్కొన్నారు.

# 63వ డివిజన్ అధ్యక్షుడిగా పోగుల సంతోష్



**కాజీపేట, నేటిధాత్రి:** గ్రేటర్ వరంగల్ 63వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పోగుల సంతోష్ ను నియమిస్తూ డీసీసీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఉత్తర్వులను జారీ చేశారు. ఈ మేరకు సోమవారం నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా సంతోష్ నియామకపు పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పోగుల సంతోష్ మాట్లాడుతూ డివిజన్ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో ఇంత పెద్ద పదవిని అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలను తెలియచేశారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

- గ్రామ సర్పంచి మాదారపు భాస్కర్ 50 కేజీల బియ్యం పంపిణి.
- పిఎసిఎస్ సూరిపల్లి సొసైటీ డైరెక్టర్లు నాంపల్లి శ్రీనివాస్, మండలం సాగర్ 50 కేజీల బియ్యం పంపిణీ.



**చెన్నారావుపేట,నేటిధాత్రి:** మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన ముదురుకోళ్ల చుక్కమ్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించడం జరిగింది.వారు పేద కుటుంబానికి చెందిన వారిని తెలుసుకుని గ్రామ సర్పంచ్ మాదారపు భాస్కర్, పిఎసిఎస్ సూరిపల్లి సొసైటీ డైరెక్టర్లు నాంపల్లి శ్రీనివాస్, మల్లం సాగర్ ముగ్గురు కలిసి ఒక క్వింటాల్ బియ్యం పంపిణీ చేయడం జరిగింది. అందుకుగాను కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మాజీ సర్పంచ్ బొమ్మనపల్లి గణేష్, మేడబోయిన కేశవులు 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. అలాగే గ్రామ మాల సంఘ సభ్యులు, కుల పెద్ద మనుషులు కనుకల వేణు, శ్రీనివాస్, అనిల్ జక్కుల సాంబయ్య లు కలిసి 3216 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్ చీకటి చిన్న రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు జంగిలి పెద్దరాజు , సాధా బోయిన అశోక్, గౌడ సంఘం పెద్ద మనుషులు మంద చిన్న సోమయ్య, బూడిద పెద్ద వెంకటేశ్వర్లు, ముదిరాజ్ కుల పెద్ద మనుషులు దాసరి చిన్న కట్టయ్య, చెన్నమల్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కొండ బోయిన ఐలయ్య, సప్పిడి శ్యాము, దాసరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిపై విచారణ పూర్తయిన చర్యలు లేవు

- గ్రామ పంచాయతీలో దాదాపు 30 లక్షల అవినీతి
- అవినీతికి సంబంధించిన ఆధారాలతో సిద్ధం ఏబీవీపీ



**చిట్యాల,నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని చిట్యాల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ లో జరిగిన అవినీతి పై విచారణ పూర్తి అయిన కూడా చర్యలు తీసుకోవడంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పంచాయతీ అధికారి ఎలాంటి రాజకీయ ఒత్తిడి ల కు , లొంగ కుండా పారదర్శకంగా విచారణ పై మరియు అవినీతికి పాల్పడిన ఇంఛార్జి సర్పంచ్ పై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని ఏబీవీపీ చిట్యాల శాఖ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమం లో ఏబీవీపీ ఉమ్మడి జిల్లా హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజు కుమార్ మాట్లాడుతూ అవినీతి అంతం ఏబీవీపీ పంతం అని అన్నారు చిట్యాల గ్రామపంచాయతీ లో దాదాపు 10 నుండి 30 లక్షల అవినీతి జరిగిందని అన్నారు నిధుల ను రికవరీ చేయాలని మరియు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లేనియెడల మా దగ్గరా కూడా అవినీతి కి సంబంధించిన ఆధారాలతో సిద్దంగా ఉన్నామని అన్నారు కావున జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పంచాయతీ అధికారి వెంటనే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేదంటే జిల్లావ్యాప్తంగా ఏబీవీపీ ఆందోళనలు కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు..ఈ కార్యక్రమం లో ఏబీవీపీ నగర కార్యదర్శి. గోల్కొండ అజయ్ ఏబీవీపీ నాయకులు , ,శివ ,సాయి ,జయంత్,రణదీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాపన్న గౌడ్ 371వ జయంతి ఉత్సవాలు



**చెన్నారావు పేట,నేటిధాత్రి:** మండలంలోని పాపయ్య పేట గ్రామం లో సర్వాయి పాపన్న 371 వ, జయంతి ఉత్సవాలు పాపయ్య పేట గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు మేడి ప్రభాకర్ గోపా అధ్యక్షుడు బుర్ర సుదర్శన్ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కుల పెద్ద మనిషి మేడి ప్రభాకర్ గౌడ్, అధ్యక్షులు బండి రమేష్ గౌడ్, సర్వాయి పాపన్న మోకు దెబ్బ అధ్యక్షుడు ఆకుల భాస్కర్ గౌడ్, గోపా అధ్యక్షుడు బుర్ర సుదర్శన్ గౌడ్, ఉపసర్పంచి మేడి వెంకన్న గౌడ్, మొగిలి కేశవ రెడ్డి, కత్తి స్వామి గౌడ్, మేడి సంతోష్ గౌడ్,రమేష్ గౌడ్, పల్లె సతీష్ బాబు, తాళ్ళ సమ్మయ్య,గౌడ్ బుడిగే నాగయ్య గౌడ్ , మదురి బుచ్చి రాములు గౌడ్, వంశి కృష్ణ గౌడ్, వీరస్వామి గౌడ్, మనికంట గౌడ్, నారాయణ గౌడ్ సాయి కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# అధికారుల నిర్లక్ష్యంతోనే నాసిరకంగా పనులు





**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నేటిధాత్రి:** త్రి ఆగస్టు16ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలో నాసిరకం సి సి రోడ్లు పోస్తున్నారని ఏ ఈ నయీమ్ కి సర్పంచ్కి పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. చరవాణి ద్వారా ఏఈ కి చెప్పితే ఆపేస్తే ఆపేయండి మీ ఇష్టం అని బాధ్యత లేకుండా సమాధానం చెబుతున్నాడు కనుక సంబంధిత అధికారులు లు ఈ సి సి రోడ్డు నిర్మాణానికి గ్రామ పంచాయతీ పాలక సభ్యులకు చెప్పకపోవడం తో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ తీర్మానం ఎలా ఇచ్చాడో గ్రామ సర్పంచి సి సి రోడ్డు నిర్మాణానికి తీర్మానం ఎలా ఇచ్చాడో మాకు తెలియదు 8వ వార్డు 9వ వార్డు సభ్యులు చాలా బాధపడ్డారు అయినా సరే సి సి రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నారు కదా అనుకుంటే నాణ్యత లేకుండా రోడ్డు పనులు చేస్తున్నారు. సంబంధిత జిల్లా అధికారులు వెంటనే స్పందించి నాణ్యతగల పనులు చేయించగలరని మనవి చేస్తున్నాను.

# విద్యార్థి యువజన సదస్సును జయప్రదం చేయండి



**డెస్క్,నేటిధాత్రి:** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని నిరుద్యోగ భృతి చెల్లించాలని ప్రభుత్వ విద్యను పరిరక్షించాలని ఈనెల 19 న ఎఐఎస్ఫ్,ఎఐవైఫ్ ఆధ్వర్యంలో లివిద్యార్థి యువజన సదస్సునులి జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నరేష్ ద్రావిడ్ లి కోరారు లిసదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఖాజీపేట్ లో విడుదల చేస్తూ వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తామని ఉచిత విద్యను అందిస్తామని గొప్పలు చెప్పి వాటిని అమలు చేయడంలో ఎలాంటి చిత్తశుద్ధి లేదని అన్నారు, జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, విద్యారంగానికి జీడీపీలో ఆరు శాతం కేంద్ర బడ్జెట్ లో ,10 శాతం నిధులు కేటాయించాలని, రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించాలని, కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజులు నియంత్రించాలని, తెలంగాణలో కోచింగ్ సెంటర్లు ప్రభుత్వ నిర్వహించాలని, ప్రభుత్వ భూముల వేలం నిలిపివేసి ప్రభుత్వ విద్య వైద్యం ప్రజల అవసరాలకు ఉపయోగించాలని, జిల్లాలో ఉన్నటువంటి కాకతీయ విశ్వ విద్యాలయ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని, వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోలో జిల్లా కమిటీ సభ్యులు రమేష్, రాము, భూమిక, శరణ్, చెరిత, విజయ్ కుమార్, అరుణ్, అరవింద్, హరీష్, కృష్ణ, రంజిత్ అఖిల, శశిధర్, అరుణ్, శశిప్రితం పాల్గొన్నారు.

# దండోరా సభకు భారీగా రావలి



**వర్ధన్నపేట,నేటిధాత్రి:** నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు, కాంగ్రెస్ పార్టీ అభిమాన ప్రజానీకానికి విన్నపము,18-08-2021 రోజున దళిత గిరిజన ఆత్మ గౌరవ సభను మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ వర్ధరాజేశ్వర్ రావు నాయకత్వంలో భారీగా పాల్గొని విజయవంతం చేయాలని వర్ధన్నపేట మండల నాయకులు ఎర్ర శ్రవణ్ కుమార్ తెలియచేసారు,వారు మాట్లాడుతూ కేసీఆర్ దళిత బందు పేర ఓట్లు ఆదుకునేందుకు హుజురాబాద్ లో పెద్ద బిచ్చగాడి వేషం వేసి దళితులను మోసం చేస్తున్నారని, ఎన్నికలు వొస్తేనే దళితులు గుర్తుకొస్తున్నార,నీవు దళితులకు ఇచ్చిన హామీలు ఏమైనయ్ దళిత ముఖ్యమంత్రి ఎక్కడ,డబుల్ బెడ్రూమ్ ఎక్కడ,దళితులకు మూడు ఎకరాల భూమి ఎక్కడ,వీటికి దళిత నియోజకవర్గం అయిన వర్ధన్నపేట నియోజవర్గా ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని,ఇలాంటి పబ్బం గడుపుకునే మాటలు నమ్మొద్దని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ శ్రేణులు,దళిత,గిరిజన ప్రజలు భారీగా తరలి విజయవంతం చెయ్యాలని కోరారు.

# ఎమ్మెల్యే హనుమంతరావు దిష్టి బొమ్మ దహనం



**అంబర్ పేట్,నేటిధాత్రి:** భారతీయ జనతా పార్టీ బాగ్ అంబర్పేట్ డివిజన్ అధ్యక్షులు చుక్క జగన్ ఆధ్వర్యంలో రెడ్ బిల్డింగ్ చౌరస్తాలో రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ పైన అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మరియు కేసీఆర్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎన్. గౌతమ్ రావు బిజెపి అధ్యక్షులు, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా, శ్రీమతి బి.పద్మ రెడ్డి బాగ్ అంబర్ పేట్ డివిజన్ కార్పొరేటర్, సి కృష్ణ గౌడ్ బిజెపి ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా, ఏడెల్లి అజయ్ కుమార్ బీజేపీ అధికార ప్రతినిధి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా పాల్గొన్నారు రాబోవు రోజుల్లో తెలంగాణ ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పే తరుణం ఆసన్నమైందని 2023 లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఇలాంటి వీధి రౌడీలని, గూండాగిరి చేసేవాళ్లని ఎవరినైనా ఉపేక్షించేది లేదని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డివిజన్ లో ఉన్న బిజెపి మరియు మోర్చాల నాయకులు పాల్గొనడం జరిగింది.

# సిఎంఆర్ఫ్ చెక్కుల పంపిణీ చేసిన గండ్ర



**రేగొండ,నేటిధాత్రి:** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్ని 40 లబ్ధిదారులకు రూ. 15,84,500/-ల విలువ గల చెక్కులను పంపిణీ చేసిన మన ప్రియతమ నాయకులు, భూపాలపల్లి శాసన సభ సభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ. ముందుగా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులకు,లబ్ధిదారులకు నమస్కారం తెలియచేశారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ఉదారంగా సొంత ఖర్చుల తో వైద్యం చేయించుకుని ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా తన మన బేధం లేకుండా సిఎంఆర్ ఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నందుకు నియోజకవర్గ ప్రజల తరువున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ,జడ్పీటీసీ, మండల పార్టీ ప్రెసిడెంట్, పిఏసిఎస్ చైర్మన్, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు,మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలు మరియు లబ్ధిదారులు, మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**అంబర్ పేట్, హైదరాబాద్:** అంబర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివం రోడ్డు లో బస్సు వెనుక చక్రాల కింద పడి యువకుడి మృతి.ఉప్పల్ డిపో కి చెందిన ఆర్టీసీ బస్సు మెహిదీపట్నం నుండి ఉప్పల్ వైపు వస్తుండగా ద్విచక్ర వాహనంపై వస్తున్న అంబర్ పేట పటేల్ నగర్ కు చెందిన బండ్ల బాను ప్రసాద్(18) అనే యువకుడు బస్సును ఓవర్టేక్ చేయబోయి వెనుక చక్రాల కింద పడి మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న రాని బాగ్ అంబర్పేట సెక్టార్ ఎస్సై లింగం తెలిపారు మృతదేహాన్ని ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.

**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999